1

నవతెలంగాణ

మహబూబ్‌నగర్

బుధవారం | నవంబర్ 27. 2024 | www.navatelangana.com

ఉపాధి హామీ పనులు ప్రారంభం

నవతెలంగాణ- నవాబ్‌పేట



నవాబ్ పేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి హామీ పథకం 2024.25 సంవత్సర సంబంధించిన పనులను తహశీల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో జయరాం నాయక్ డీసీసీ ఉపాధ్యక్షుడు రంగారావు ఎంపీఓ భద్రు నాయక్ ఏపీఓ జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఉపాధి హామీ పథకం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ ఉపాధి హామీ ఈసీ రెడ్యానాయక్ ,టీఏలు జైపాల్ రెడ్డి ,నర్సింహ, చారి విక్రమ్, పంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్ ,కారోబార్ లక్ష్మయ్య ,ఫీల్డ్ అసిస్టెంట్ జంగమ్మ ,కూలీలు తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు పట్టణ అధ్యక్షుడిగా జగదీష్‌కుమార్

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



మాల మహానాడు మహబూబ్‌నగర్ పట్టణ అధ్యక్షుడిగా ఎడ్ల జగదీష్‌కుమార్ నియమితులయ్యారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో జిల్లా ప్రధాన కార్యాదర్శి బ్యాగరి అరేందర్ ఆధ్వర్యంలో మాల మహానాడు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కడం బాలరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల కృష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానుగడ్డ యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం మహబూబ్‌నగర్ పట్టణం టీడీ గుట్టకు చెందిన ఎడ్ల జగదీష్‌కుమార్‌ని మాలమహానాడు పట్టణ అధ్యక్షుడిగా ప్రకటిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలల అభివృద్ధికోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. కార్యక్రమంలో మాల మహానాడు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షుడు బ్యాగరి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి గోకం చెన్నయ్య, ఎడ్ల శ్రీశాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులతో మన రాజ్యాంగానికి ప్రమాదమే

- రాజ్యాంగరక్షణ భారతీయుల బాధ్యత
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు



నవతెలంగాణ- జడ్చర్ల

మతోన్మాద శక్తులతో మన రాజ్యాంగానికి ప్రమాదమే, రాజ్యాంగరక్షణ భారతీయుల బాధ్యతని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు అన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు అనంతరం కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ భారతదేశం లోని అనేక కులాల, మతాల, భాషల జాతులను ఒకే విలువతో కూడినటువంటి గొప్ప రాజ్యాంగాన్ని అందించాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్.భారత రాజ్యాంగాన్ని మొత్తం అవగాహన చేసుకోవాలంటే మొదటగా ఉన్న ప్రియాంబుల్ సరిపోతుంది. ఇంత గొప్ప రాజ్యాంగాన్ని ఈ మతోన్మాద శక్తులు రోజుకో పేజీ చొప్పున తీసివేస్తూ, వీరి పరిపాలనలో దళిత ఆదివాసి మైనార్టీ ప్రజలపై దాడులు, హత్యలు అత్యాచారాలు చేస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ఉన్నది. బహిరంగంగా రాజ్యాంగాన్ని మొక్కుతూ వెనుక నుండి రాజ్యాంగాన్ని మార్చి వారి యొక్క మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తుంది దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛను కాలరాస్తూ ప్రశ్నించే మేధావులను దేశద్రోహం కేసు కింద జైళ్లలోనిర్బంధిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కారు చౌకగా వారి అనినయులైన కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను తీసివేయాలని ప్రయత్నం చేస్తుందన్నారు.బీజేపీ ప్రభుత్వం అవలంబించే ఆర్థిక, సామాజిక, మతతత్వ విధానానికి వ్యతిరేకంగా నిరంతరం ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు, జడ్చర్ల మండల కార్యదర్శి నాగరాజు, తిరుపతి యాదవ్ కృష్ణ, బాలరాజ్,తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ పదవి ఇవ్వాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడికి లేఖ

నవతెలంగాణ- నవాబ్ పేట



మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి ఇవ్వాలని టీపీసీసీ కో ఆర్డినేటర్ దారా భాస్కర్ టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ కోసం క్రియాశీలక సభ్యునిగా ఎంతగానో కష్టపడ్డానని తెలిపారు. అదే విదంగా ఏఐసీసీ గాని పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ,గత ప్రభుత్వ హయాంలో వచ్చిన ప్రతి ఉపఎన్నికల్లో పార్టీ ఇచ్చిన ప్రతియొక్క బాధ్యతను నిర్వహించాను.అదే విదంగా గత అసెంబ్లీ దేవరకొండ ,పార్లమెంట్ ఎన్నికల్లో కొల్లాపూర్ కో ఆర్డినేటర్ గా పని చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతగానో కృషి చేశాను.ఇలా కాంగ్రెస్ పార్టీ కోసం అన్ని రకాలుగా కష్టపడుతున్న నాకు డీసీసీ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు.

స్కూల్ విద్యార్థుల ఆటో బోల్తా

నవతెలంగాణ -మహమ్మదాబాద్



మండల కేంద్రంలోని ఉన్న పంచశీల గ్లోబల్ హైస్కూల్ పాఠశాల ఆటో అదుపుతప్పి బోల్తా పడింది.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మాదిరిగానే ఆటోలో మంగంపేట్ తాండ నుంచి ఉదయం విద్యార్థులను ఎక్కించు కొని వస్తుంటే చిన్నాయపల్లి గ్రామ సమీ పంలో ఎదురుగా వస్తున్న టిప్పర్ కు సైడ్ ఇవ్వడంతో...రోడ్ పనులు నడవడంతో సైడ్ లో పోసిన మట్టి జారిపోవడంతో ఆటో బోల్తా పడింది. విద్యార్థులకు స్వల్ప గాయాలు కావడంతో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కాగా విద్యార్థులకు భద్రత లేకుండా ఆటోలో పాఠశాలకు వెళ్లడం ఇలాంటి ప్రమాదాలు జరుగు తుండడంతో ప్రైవేట్ పాఠశాలల్లో చదివించే విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. వేల వేలకు ఫీజులు కట్టి పాఠశాలలకు వెళ్లేందుకు అదనంగా బస్సు చార్జీలు చెల్లించుతుండగా తమ పిల్లలకు ఇలాంటి ప్రమాదాలు జరుగుతుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు.

భూమి వాటా కోసం జిల్లా సివిల్ కోర్టుకు...

నవతెలంగాణ నవాబ్ పేట



మండల పరిధిలోని చౌడూర్ గ్రామానికి చెందిన మహ్మద్ జిలానీ వృత్తి రీత్యా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్నారు. తండ్రి సంపాదించిన వారసత్వంగా వచ్చే భూమి చౌడూర్ శివారులో 348 సర్వే నంబర్ లలో తన తండ్రి అజ్మత్ పేరు మీద 5.25 భూమిని చాలా కాలం కిందట కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తూ ఉంటూనే తండ్రి మరణించాడు అట్టి భూమిని జిలానీ తమ్ముళ్లు తనకు వాటా రాకుండా చూస్తున్నారని అమ్మాలని చూస్తున్నారని జిల్లా సివిల్ కోర్టుకు వెళ్లారు.జిలానీకి రావాల్సిన భూమిని తనకు దక్కకుండా చూస్తున్నారని న్యాయవాది మహ్మద్ అబ్దుల్ వాహబ్‌ను న్యాయం చేయాలని తాను గోడును చెప్పడంతో న్యాయవాది మహ్మద్ అబ్దుల్ వాహబ్ జిలానీకి తనవంతు న్యాయం కోసం కోర్టులో ఓఎస్ నెంబర్ 962/2023 దావా వేసానని తండ్రి వారసత్వ ఆస్తి జిలానీకి చెందేలా కృషి చేస్తానని న్యాయవాది మహ్మద్ అబ్దుల్ వాహబ్ తెలిపారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



రాష్ట్రంలోని యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రం లోని క్రీడా మైదానంలో విద్యార్థు లకు ఫిష్ పోటీలు నిర్వహించినట్లు మలక్పేట్ ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ గుత్త శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ క్విజ్ కాంపిటేషన్ కార్యక్రమంలో మొత్తం 34 స్కూల్స్ నుంచి 102 మంది విద్యార్థులు హాజరైనట్లు వెల్లడించారు. మొదటి బహుమతి భాష్యం టెక్నో స్కూల్, విద్యార్థి రెండో బహుమతి పద్మాలయ హై స్కూల్ విద్యార్థి , మూడవ బహుమతి చైతన్య స్కూల్ విద్యార్థి తన సొంతం చేసుకున్నారని వెల్లడించారు.ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ , ఏఈఓ శ్రీనివాస్ పాల్గొని అభినందించారని తెలిపారు. కార్యక్రమంలో డా. ప్రశాంత్ బాబు(పిల్లల వైద్య నిపుణులు) పాల్గొన్నారు.

పంచాయతీ వైపు.. అందరి చూపు

- కొత్త సర్పంచ్‌లు కొలువెప్పుడు..?
- అద్దె భవనాల్లో కొనసాగుతున్న పంచాయతీ కార్యాలయాలు
- కూలడానికి సిద్ధంగా ఉన్న పంచాయతీ భవనాలు
- నువ్వా నేనా అంటున్న యువకులు



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండల పరిధిలో 37 గ్రామపంచాయతీలున్నాయి. సగం వరకు గిరిజన తండాలలో గ్రామపంచాయతీ భవనాలు అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయి. కొన్ని భవనాలలో అద్దె చెల్లించకపోవడంతో ఎస్సీ, ఎస్టీ కమిటీ హాల్లో పంచాయతీ భవనాలు కొనసాగుతున్నాయని సమాచారం.అదేవిధంగా పాత భవనాలు కూలడానికి సిద్ధంగా ఉన్నాయని పలువురు తెలిపారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం మండలంలో కొత్త గ్రామపంచాయతీ భవనాలు నిర్మించడానికి ఎమ్మెల్యే ఒక్కొక్క గ్రామపంచాయతీకి 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు. అయినప్పటికీ పెద్దరేవెల్లి, గౌతాపూర్, కేతిరెడ్డిపల్లి, చింతకుంట తాండా, పెద్దాయిపల్లి ,చిన్నంగుల గడ్డ తండా, మూతి ఘనపూర్, కొత్త గ్రామపంచాయతీ భవనాలను నిర్మించారు. పవనాలు నిర్మించిన సర్పంచులకు నిధులు రాకపోవటంతోఅప్పుల ఊబిలో ఉన్న సర్పంచులకు బిల్లులు రాకపోవడంతో అయోమయంలో ఉన్నారు.ఒక్కొక్క గ్రామపంచాయతీ మాజీ సర్పంచులకు 20 లక్షల నుంచి 80 లక్షల వరకుప్రభుత్వం నుంచి బిల్లులు రావాల్సి ఉందని ఆయా గ్రామాల సర్పంచులు తెలిపారు. కొత్త ప్రభుత్వం కొలువెక్కి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు చిల్లి గవ్వ రాలేదని సర్పంచులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని గ్రామాలల్లో కూలడానికి సిద్ధంగా ఉన్న పంచాయతీ భవనాలు. కొత్త ప్రభుత్వం అన్నా వచ్చి పాత బిల్లులు మంజూరు చేస్తారని సర్పంచులు అంటున్నారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ పదవి కాలం పోయి ఏడాది గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం కొత్త సర్పంచులు నియమించకపోవడంతో అభివృద్ధి శూన్యం. అధికారుల ఇష్టానురాజ్యం.

పేరుకే పంచాయతీ భవనాలు.

నిధుల లేమితో అయోమయంలో ప్రజలు చేసిన పనులకు డబ్బులు ఇవ్వాలని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిశారు.అయిన ఫలితం శూన్యం. అటూ సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు,పంచాయతీ భవనాలు, స్మశాన వాటికలు నిర్మించి అప్పుల పాలైనట్టు తెలిపారు.

బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి

- రైతు కార్మిక, కర్షక చట్టాలను ఉపసంహరించుకోవాలి
- ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాన్ని తక్షణమే ఆపాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సమ్మె నిర్వహించారు. ఈ సమ్మె మున్సిపల్ టౌన్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, టీయూసీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు సురేష్, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ఏ రాములు, రైతు కూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ రామచందర్, ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి వి పద్మ నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా తీసుకొస్తూ కార్మికుల నష్టం కలిగించే విధంగా ఈ చట్టాలు ఉన్నాయని యావత్ కార్మికులంతా పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. 73 షెడ్యూల్ పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మల్టీ నేషనల్ కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం 2024 -25 కేంద్ర బడ్జెట్లో డిజిటల్ వ్యవసాయ మిషన్ ని కేంద్ర ప్రభుత్వం పెంచిందన్నారు ఈ మిస్సింగ్ ద్వారా కాంట్రాక్ట్ వ్యవసాయ పాలకులు ప్రోత్సహిస్తున్నారు. 2017లో జీఎస్టీ విధానం అమల్లోకి తీసుకురావడం 2019లో కేంద్ర సహాయక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం ద్వారా రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తి కి భంగం కలిగిందన్నారు. ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను రావాల్సిన వాటిని తగ్గించిందన్నారు. బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే కార్పొరేట్ సంస్థలకు 16.5 లక్షల కోట్ల అప్పులను మాఫీ చేసిందన్నారు. కానీ రికార్డ్ పరిస్థితుల్లో రైతులు కార్మికులు చేసిన అప్పులకు రుణమాఫీ రుణమాఫీ చెయ్యడానికి నిరాకరిస్తుందన్నారు. 2021 డిసెంబర్ 9న ఎస్కేయంతో జరిగిన లిఖితపూర్వ ఒప్పందాలను మోడీ ప్రభుత్వం ఉల్లంఘించిందన్నారు. ప్రజలు జీవన ఉపాధి రక్షించుకోవడానికి, ప్రైవేటీకరణ వల్ల ఏర్పడిన దారుణ పరిస్థితిల నుండి కార్మికులను, రైతులను ప్రజలందరినీ కాపాడుకోవడానికి ప్రైవేటీకరణ విధానాలను ఆపాలని డిమాండ్ చేశారు. లేనిచో యావత్ కార్మికులందరికీ కలిపి కేంద్ర ప్రభుత్వ విధానాల పైన వివిధ రకాల ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ కన్వీనర్ జి రాజ్ కుమార్ ,సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దిప్లా నాయక్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మయ్య నర్సింలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కడియాల మోహన్, జగన్ సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, టియుసీఐ జిల్లా కార్యదర్శి సాంబశివుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల్ రెడ్డి, ఏఐటియుసి జిల్లా నాయకుడు చెన్నయ్య, తెలంగాణ రైతాంగ సమితి జిల్లా కార్యదర్శి వెంకటయ్య, అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకుడు గోపాల్ నాయక్, అరుణోదయ సాంస్కృతిక సంఘం జిల్లా కార్యదర్శి చంద్రన్న, సీఐటీయూజిల్లా ఉపాధ్యక్షుడు తెలుగు సత్తయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు,విశ్వనాథం, కేశవులు,బాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు,గోనెల రాములు, శివమ్మ, శ్యామల, రాజు, పడాల వెంకటయ్య, లక్ష్మయ్య కార్మికులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వంలోనే దళిత గిరిజన హక్కుల తొలగింపు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



బీజేపీ ప్రభుత్వంలోనే రాజ్యాంగంలోని దళిత గిరిజన హక్కులను తొలగిస్తున్నారని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం రాజు, ఎం కురుమయ్య ఆరోపించారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పట్టణం లోని కాలేజ్ బాయ్స్ హాస్టల్ దగ్గర కేవీపీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, మల్లెల మాణిక్యం రాజు, ఎం కురు మయ్య మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదం పొందిన రోజు. నేటికీ 75 సంవత్సరాలు పూర్తయిందని తెలిపారు. రాజ్యాంగం వచ్చిన తర్వాతనే ప్రజలందరికీ అక్కులు కల్పించబడ్డాయని, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం అందరికీ కల్పించబడ్డాయన్నారు. రాజ్యాంగం వల్లే మనకు చదువుకునే హక్కు రిజర్వేషన్లు వచ్చాయన్నారు. కానీ నేడు కేంద్రాల్లో ఉన్న బిజెపి ప్రభుత్వం, రాజ్యాంగం లో దళితులు గిరిజనులకు ప్రజలకు కల్పించబడిన హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరా స్తుందన్నారు. కావున భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు వేణు ,క్రాంతి,రవికురుమూర్తి,విల్సన్,వీరేందర్, మహేష్ బాబు, శ్రీకాంత్, పాల్గొన్నారు

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

నవతెలంగాణ -జడ్చర్ల



మంగళవారం ఉదయం 9.30 గంటలకు వైజాగ్ కి చెందిన రాజేశ్వరి అనే మహిళ జడ్చర్ల రైల్వేస్టేషన్ నుండి కొల్లాపూర్ పోవడానికి లోకల్ ఆటోలో బస్టాండ్‌కి రాగ ఆటోలో బ్యాగు మర్చిపోయారు. జడ్చర్ల పోలీస్ వారిని ఆశ్రయించగా జడ్చర్ల పట్టణ సీఐ ఆదిరెడ్డి సిబ్బందితో సీసీ కెమెరాల ద్వారా ఆటోను గుర్తించి జడ్చర్ల ఆటో యూనియన్ ప్రెసిడెంట్ షేక్ హాజీ కి తెలుపగా షేక్ హాజీ ఆటో వ్యక్తి అయిన వద్యవత్ రాజు దేవునిగుట్ట తండ కు చెందిన వ్యక్తిగా గుర్తించి తనకి ఫోన్ ద్వారా మిషన్ తెలుపగా అట్టి బ్యాగును పోలీస్ స్టేషన్ కి తీసుకొని వచ్చి సీఐ ఆదిరెడ్డి సమక్షంలో బాధితులకు బ్యాగు అందించారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ విద్యార్థిదే

ప్రముఖ న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్దన్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

చట్టం ముందు అందరూ సమానమేనని, రాజ్యాంగం కాపాడుకోవాల్సిన బాధ్యత దేశంలో ప్రతి విద్యార్థికి ఉందని ప్రముఖ న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్దన్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ కళాభవన్‌లో భారత రాజ్యాంగం మన ముందున్న సవాళ్ల అనే అంశంపై సెమినార్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో భారత రాజ్యాంగం నిరంతరం పేద ప్రజల పక్షాన ఉంటూ అనేక హక్కులను ప్రజలకు చేకూరుస్తుందన్నారు. చట్టం ముందు అందరూ సమానమే అని పేర్కొన్నారు. కానీ బిజెపి పాలన చట్టాన్ని తన చుట్టాలుగా మలుచుకొని పనిచేస్తుందని తెలిపారు. అందరికీ చదువు అందించాల్సిన ప్రభుత్వం ఈ మధ్యకాలంలో పేద విద్యార్థులకు చదువు దుర మయ్యేలా చట్టాలను మారుస్తుందని విమర్శించారు. అదాని, అంబానీలకు కోట్లు దోచుకునేలా చట్టాలను మారుస్తున్నారని విమర్శించారు. అనంతరం రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏ రాములు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఈ దేశంలో అమలు చేయకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ దేశ విద్యార్థులు భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ హక్కులను స్వేచ్ఛ సమానత్వాలను ఓటుహక్కును సెక్యులర్ విషయాలను తెలుసుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్ ప్రశాంత్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, నందు, నాయకులు బన్నీ ,నిరంజన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తోంది



జడ్చర్ల : బీజేపీ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తోందని మహబూబ్‌నగర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డెక్కన్ జనార్దన్ అన్నారు. జడ్చర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ కళాభవనంలో టీఎస్ యూటీఎఫ్ డిసెంబర్లో జరగనున్న జిల్లా మహాసభల..భారత రాజ్యాంగం మన ముందున్న సవాలు.. అనే అంశంపై ఆర్ నర్సింలు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డెక్కన్ జనార్దన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారతదేశవ్యాప్తంగా అన్ని కులాలకు మతాలకు ప్రాంతాలకు సమానంగా వారి యొక్క హక్కులను వారి యొక్క న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించేలా ఉందన్నారు. విద్య, ఉద్యోగాల్లో, రాజకీయాల్లో సమానమైన అవకాశాలు కల్పించేలా అంబేద్కర్ రాశారన్నారు. అదేవిధంగా ప్రస్తుతం బీజేపీ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ విషయంలో ఈ దేశవ్యాప్తంగా మేధావులు, నిపుణులు,, ఉద్యోగస్తులు, ప్రముఖులు, యావత్ ప్రజానీకం ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు.రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ. రాములు,బాద్మి శివకుమార్ మాజీ సంగీత నాటక అకాడమీశాఖ మాత్యులు, కోడుగల్ యాదయ్య జీడీమాజీ వైస్ చైర్మన్, నిత్యానందం మాజీ ఎంపీపీ, గోవిందనాయక్,టీజీయూఎస్ రాష్ట్ర నాయకులు, తాహెర్ టీయూటీ ఎస్ జిల్లా అధ్యక్షులు, మన్యం టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి,కృష్ణ,టీఎస్ యూటీఎఫ్,మండల కార్యదర్శి, వెంకటయ్య,టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు,తారా సింగ్, టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు, నాగయ్య రాజాపూర్ టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షులు,ప్రభావతి, టీఎస్ యూటీఎఫ్ మహిళా కార్యదర్శి, కృష్ణ హరియా రమేష్ హనుమంత్ నాయక్, జగన్ దీప్లా నాయక్ సత్తయ్య రాము తదితరులు పాల్గొనడం జరిగింది.

బతుకుదెరువు కోసం వెళ్లినంత మాత్రాన ఓటు హక్కును కోల్పోవాలా ?

- యన్మంగండ్ల గ్రామస్తులు తహశీల్దార్ కు వినతి

నవతెలంగాణ -నవాబ్ పేట



బతుకుదెరువు కోసం వెళ్లినంత మాత్రాన ఓటు హక్కును కోల్పోవాలా అని ,తామంతా స్థానికులమే వృత్తి రీత్యా ఇతర ప్రాంతాలకు వెళ్లి నివాసం ఉంటున్నామని యన్మంగండ్ల గ్రామస్తులు తహశీల్దార్ కు వినతి అందజేశారు. ఇతర ప్రాంతాలకు వెళ్లిన కూడా ఓటు హక్కును వినియోగించుకున్నామని కొందరు వ్యక్తులు ఉద్దేశ పూర్వకంగా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం సమంజసం కాదన్నారు. యన్మంగండ్ల గ్రామానికి ఓటర్లు తహశీల్దార్ శ్రీనివాసులు కు వినతి పత్రాన్ని సమర్పించారు.తప్పుడు సమాచారం అందించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.మాజీ ప్రజా ప్రతినిధులు అని కూడా చూడకుండా అభ్యంతరాలు వ్యక్తం చేయడం ఎంత వరకు సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో లక్ష్మయ్య వసీం రియాజ్ జమీరోద్దీన్ భాస్కర్ మక్సూద్ ఈజాస్ రవి ఉన్నారు.

మండల వ్యాపారుల కార్యవర్గ సంఘం ఎన్నిక

- మండలఅధ్యక్షుడుగా సుధాకర్ చారి ఉపాధ్యక్షుడుగా శేఖర్ గుప్తా

నవతెలంగాణ- నవాబ్ పేట..

మండల వ్యాపారుల సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల వ్యాపారుల సంఘం అధ్యక్షుడిగా జేకే ట్రస్ట్ డైరెక్టర్ సుధాకర్ చారి(సుధాకర్ జువెలర్స్),ఉపాధ్యక్షులుగా ఆలూరి శేఖర్ గుప్తా,బిక్కు మల్ల నరేష్ కుమార్ గుప్తా,మొహమ్మద్ ఇర్షాన్.ప్రధాన కార్యదర్శులుగా సి బాలరాజ్.కార్యదర్శులుగా బిక్కు మల్ల శ్రీనివాసులు గుప్తా,చిగుళ్లపల్లి లింగం గుప్తా.కోశాధికారులుగా కల్వ నర్సింలు గుప్తా.సంయుక్త కార్యదర్శులు గా చౌదరి సిద్దేశ్వర్,నర్ల వెంకటయ్య, రాజేష్ బొడ్డు,కమ్మరి శ్రీనివాస్ చారి,ఎల్ కృష్ణయ్య, మహమ్మద్ బురాన్ అన్ని రకాల వ్యాపారాల నుండి సలహా దారులుగా 16 మంది సభ్యులను ఎన్నుకున్నారు.



ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



నవ తెలంగాణ-గండీడ్

మండలంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం,చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.చైర్మన్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలోని పౌరులందరికీ కుల,మత,ప్రాంత, పేద,ధనిక బేధాలు లేకుండా సమాన న్యాయం కల్పించే హక్కులను ప్రసాదించినభారత రాజ్యాంగానికి ఎంతో విశిష్టత ఉందన్నారు. పరిపాలన అంశాలు కాకుండా స్వేచ్ఛ సమానత్వం హక్కులు సామాజిక ఆర్థిక బేధాలు వివక్ష లేకుండా ప్రజలను దేశంగా కలిపి ఉంచడంలో రాజ్యాంగానికి ఎంతో కీలక పాత్ర ఉందన్నారు.కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం బ్యాంకు మేనేజర్ వెంకటయ్య, సీఈఓ ఆశన్న, సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు పగిడ్యాల్ కృష్ణయ్య,బోయ మల్లేష్, కె.వెంకటయ్య, కె.సికిందర్ విద్యార్థులు పాల్గొన్నారు.



మహమ్మదాబాద్: భారత రాజ్యాంగం దేశానికి ఆత్మలాంటిదని టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రాములు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారత రాజ్యాం గాన్ని ప్రతి ఒక్కరూ భారత పౌరులు గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ శాంతిరంగ్యా, మహబూబ్‌నగర్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు దోమ వెంకటేష్,దిడ్డికాడి గోపాల్, అనంతయ్య గుప్తా,పత్తి గోపాల్,నాగయ్య, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలు అత్యంత సురక్షితమైనవి :కలెక్టర్ సురభి



నవతెలంగాణ- వనపర్తి

భారత దేశంలో ఎన్నికల నిర్వహణకు ఉపయోగిస్తున్న ఈవీఎంలు అత్యంత సురక్షితమైనవని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదర్శ్ సురభి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయొచ్చని, మళ్లీ బ్యాలెట్ పేపర్లను అమల్లోకి తేవాలంటూ కొందరు సుప్రీం కోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారన్నారు. పిల్‌పై సుప్రీం కోర్ట్ న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, పీబీ వరాల్ విచారణ జరిపి నాయకులు ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంలు సురక్షితమని, ఓడినప్పుడు వాటిపై అనుమానం వ్యక్తం చేయడం సబబు కాదని పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చినట్లు తెలిపారు. ఈ తీర్పు ఈవీఎంల విశ్వసనీయత, ఎన్నికల ప్రక్రి య పారదర్శకంగా జరుగుతుందనడానికి రుజువుగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు.

అద్దె చెల్లించలేదని ఎంపీడీఓ కార్యాలయానికి తాళం

నవతెలంగాణ-ఆత్మకూరు



అమరచింత ఎంపీడీఓ కార్యాలయ భవనం అద్దె చెల్లించక పోవడంతో మంగళవారం భవనం యజమాని తాళం వేశాడు. ఈ సందర్భంగా భవనం యజమాని సురేందర్ మాట్లాడుతూ దాదాపు రూ.4 లక్షలకుపైగా అద్దె బకాయి ఉందని అడిగితే ఎవరూ పట్టించుకోక పోవడంతో తాళం వేసినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో వెంకటేశ్వర్లు అక్కడికి చేరుకుని అద్దె మొత్తాన్ని 20 రోజుల్లో చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో తాళం తీశారు. ఈ సంద ర్భంగా ఎంపీడీఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 22 నెలల అద్దె చెల్లించాల్సి ఉండగా 11 నెలల అద్దె చెల్లించామని మిగతావి 20 రోజుల్లో చెల్లిస్తామని తెలిపారు.

ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి

• అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ఆత్మకూరు

కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ జీ.వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఆత్మకూరు మండల పరిధిలోనీ పిన్నంచెర్ల, బాల కిష్టాపూర్ మదానాపూర్ మార్కెట్ యార్డులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు, కొత్తకోటలో సింగిల్ విండో ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నాణ్యమైన ధాన్యం అందించాల్సి ఉంటుందని అందువల్ల నిబంధనల ప్రకారం వరి ధాన్యం తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించి ఆన్‌లైన్‌లో నమోదు చేసి సకాలంలో రైతులకు డబ్బు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన ఆత్మకూరు తాసీల్దార్ షేక్ చాంద్‌పాషా, తదితరులు ఉన్నారు.

రూ.12 కోట్లతో అభివృద్ధి పనులు

• ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి నియోజకవర్గంలో రూ.12 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన పెద్ద మందడి మండలం మంగంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ భవనం, అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య, డీఆర్‌డీఓ పీడీ ఉమాదేవి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, పెద్దమందడి ఎంపీడీవో, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సర్వేలో వివరాలను నమోదు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో మంగళవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వివరాలను నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం తప్పకుండా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సర్వే కోసం అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడికక్కడ సర్వేలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్



ఉపాధి హామీలో పని చేస్తున్న సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసు కోవాలని మేట్ల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆయన విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో కూలీలకు ప్రతి సం వత్సరం 100 రోజుల పనులను కల్పిస్తూ ప్రభుత్వం నుంచి కనీస గౌరవ వేత నం కూడా పొందకుండా నిరుద్యోగ యువతకు పనులు కల్పిస్తున్న మేట్లు వ్యవ సాయ కూలీ కుటుంబాల కంటే దారుణమైన స్థితిలో జీవిస్తున్నారన్నారు. ప్రభు త్వం తక్షణమే స్పందించి కొత్త గ్రామపంచాయతీలో పనులు చేయిస్తున్న సీని యర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకొని ఉపాధి అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేట్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యు.రాజు, ఎం ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు

• రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్

నవతెలంగాణ- పెబ్బేరు



తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రామన్‌గౌడ్ తెలిపారు. మంగళవారం పెబ్బేరు ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ, బీసీ బడుగు బల హీన వర్గాల పార్టీ తెలుగుదేశం అని తెలంగాణలో అధికారంలోకి రావాలని ఉత్సాహంగా సభ్యత్వ తీసుకున్నారన్నారు. పార్టీని బలోపేతం చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో కలిసి విజయం సాధించాలని కోరారు. వనపర్తి నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం తేవడమే లక్ష్యంగా నిత్యం శ్రమిస్తూ, కార్యకర్తలను కార్యోన్ముఖులను చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వాకిటి బాలరాజ్, సుబ్బయ్య గుప్తా , అల్లీ, రాజుశెట్టి, శ్రీహరి తిరుమలేష్ , అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- వనపర్తి రూరల్



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ సోదరుడు మురళి గుండె పోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జాతీయ ప్రొఫెషనల్ కాంగ్రెస్ వైద్య విభాగ రాష్ట్ర సమన్వయకర్త జిల్లెల్ల ఆదిత్యరెడ్డి మంగళవారం శ్రీరంగాపురం చేరుకొని మురళి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రాగి వేణు, బీ.కృష్ణ, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మండల అధ్యక్షుడు, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

భారతీయ జీవన విధానానికి ప్రతీక

• అడిషనల్ ఎస్పీ రాందాస్ తేజావత్
• ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

భారత రాజ్యాంగం భారతీయ జీవన విధానానికి ప్రతీక అని అడిషనల్ ఎస్పీ రామదాస్ తేజావత్ అన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఎస్పీ కార్యాలయం ఆవరణలో పోలీసు అధికారులు సిబ్బంది చేత భారత రాజ్యాంగం పీఠికను చదివించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచం లో అనేక దేశాలు స్వల్ప కాలంలోనే రాజ్యాంగాలను మార్చుకుంటున్న లేదా రద్దు చేసుకున్న సందర్భాలు ఉన్నయని కానీ వివిధ భాషలు, మతాలు, ప్రాంతాలు, తెగలతో భిన్న సంస్కృతి, సంప్రదాయాలు గల భారతదేశంలో మాత్రం మనం రూపొందించుకున్న రాజ్యాంగం నేటికి సజీవంగా ఉంటూ భవిష్యత్‌కు దారి చూపిస్తున్నదన్నారు. ఇది రాజ్యాంగ రూప శిల్పుల దూరదృష్టికి నిదర్శనమన్నారు. ప్రజలం దరూ రాజ్యాంగానికి బద్ధులై ఉండాలని సూచించారు.

సమన్యాయం అందించడమే లక్ష్యం

వనపర్తి: కుల, మత, జాతీ, వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయంగా సమ న్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమని కలెక్టరేట్ ఏఓ భానుప్రకాష్ అన్నారు. మంగళవారం కలెక్టొరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అధికారులు, సిబ్బంది చేత భారత రాజ్యాంగం పీఠిక చదివించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్య భావాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అనతరం ఏఓ భానుప్రకాష్ మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలు కూడా పౌరులు గుర్తెరిగి రాజ్యాంగం పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

వీపనగండ్ల: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, జెడ్పి ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఎస్ఓ అరుణ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు. కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సన్మానం

వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల్ల గ్రామంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ పర్యాటక అధికారి కల్వరాల నరసింహ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఉపాధి కూలీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్, మధు, భాస్కర్ గౌడ్, రాముడు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఏఎస్పీ రాందాస్



ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులు



వీపనగండ్లలో వ్యాసరచనా పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు



కల్వరాలలో ఉపాధి సిబ్బందికి సన్మానం..

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు: మండలంలోని యాపర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు పలుస శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మాన వహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచదేశాల రాజ్యాంగాల్లో కెల్లా అతి పెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యంగమన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు వినియోగించుకొని భాధ్యతగా నడుచుకుంటూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నరేందర్‌రెడ్డి, బాబు స్వరాజ్యంరెడ్డి, ఉపాధ్యాయులు మొహినొద్దీన్, ఈశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బాలమ్మ మురళీకృష్ణ రమేష్, ఆంజనేయులు, కవిత, శివాని తదితరులు పాల్గొనారు.

కంచిరావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే గామంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారతీయ జీవన విధానానికి ప్రతీక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానో పాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు నారాయణ రెడ్డి, రాజు, అనురాధ, వెంకటేశ్వర్లు, రాజేష్ బాబు,సాయి రేణు, కృష్ణవేణి, భాస్కర్, ఫాతిమా, చంద్ర శేఖర్, ఫిజికల్ డైరెక్టర్ శేఖర్, సిబ్బంది కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం: మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లనే అన్ని వర్గాలకు సమ న్యాయ పాలన అందుతుందన్నారు. స్వేచ్ఛా,సమానత్వ హక్కులను కల్పించి లౌకిక రాజ్యంలో అభివృద్ధి తోడ్పాటుకు రాజ్యంగం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మహేష్ కుమార్,రామకృష్ణ, శేఖర్ రెడ్డి, గోపాల్, నాగరాజు,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,యువకులు పాల్గొన్నారు.



యాపర్లలో విద్యార్థుల మానవహారం..



కంచిరావు పల్లిలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు



మదనాపురంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

• సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు
• కలెక్టరేట్ ఎదుట జీపీ కార్మికుల ధర్నా

నవతెలంగాణ- వనపర్తి రూరల్



కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

గ్రామపంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఏవో భానుప్రకాష్‌కు వినతి పత్రం అందజేశారు. ధర్నాలో పాల్గొన్న రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన విధంగా పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ఉద్యోగులకు వేతనాలను నేరుగా ఇవ్వాలని, వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని రెండో పీఆర్సి పరిధిలోకి తీసుకురావాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహకార దర్శులుగా నియమించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. విలేజ్ వాటర్ అసిస్టెంట్‌గా నియమిస్తున్న సిబ్బంది సీనియార్టీని పరిగణలోకి తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించి ఇతర శాఖలో చెల్లిస్తున్న వేతనాలను ఇవ్వాలన్నారు. విధి నిర్వహణలో మృతి చెందిన సిబ్బంది కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సహజ మరణానికి ఐదు లక్షలు బీమా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదాయం ఉన్న పంచాయతీల్లో వేతనాలు పెంచుకునేందుకు అనుమతులను ఇవ్వాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. గ్రామపంచాయతీలలో కార్మికుల మీద జరుగుతున్న దాడులను అరికట్టి వారికి రక్షణ కల్పించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శులు ఆర్యన్ రమేష్, సూర్య వంశం రాము, జిల్లా నాయకులు మధు, ఎన్.రాములు, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పుష్ప, ఎల్లస్వామి, బాలకృష్ణ, రామచంద్ర, హనీఫ్, విరాట్, పుల్లయ్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు

గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ



జీపీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న బీచుపల్లి యాదవ్

నవతెలంగాణ-వీపనగండ్ల

75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామపంచాయతీ సిబ్బందికి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బీచుపల్లి యాదవ్ దుస్తులు, గ్లౌజులు పంపిణీ చేసి ఘనంగా సన్మానించారు.

అదేవిధం గా పెద్దమార్ గ్రామంలో ఎంపీఓ రామస్వామి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ఉపాధి కూలీలు, వాచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొప్పునూరు పంచాయతీ కార్యదర్శి రవి, కాంగ్రెస్ నాయకులు వడ్డేమాన్ బిచ్చన్న, సుంకిరెడ్డి, సాంబ, గ్రామపంచాయతీ వర్కర్స్ అక్బర్‌బాషా, మాశన్న, గోపాల్, వెంకటస్వామి, గోపాల్ , అలివేల, ఈశ్వరమ్మ, ఈసీ వెంకటేష్, సీనియర్ మేటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండ

• మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్



నవతెలంగాణ-మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్ అన్నారు. మదనాపురం మండల పరిధిలోని దుప్పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అబ్రహాం లింకన్, ఏపీఎం కృష్ణవేణి, నాయకులు,రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

• ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నవతెలంగాణ- ఆత్మకూర్



ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన శ్రావణి సోమవారం అనుమా నాస్పదంగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రావణి మృత దేహాన్ని సందర్శిం నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీపట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షుడు రహమతుల్లా, అశోక్, గద్దం శ్రీనివాస్‌యాదవ్, గణేష్, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు ఉన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ అయ్యప్ప బాలకృష్ణ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు రూ.50వేల నగదును ఎంపీడీవో శ్రీనివాసరావు చేతుల మీదుగా మృతుడి భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శేఖర్‌గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్లు గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



కరాటే పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

నవతెలంగాణ - పెబ్బేరు



మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఆదివారం జరిగి 20వ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో పెబ్బేరుకు చెందిన సుమన్ కరాటే కిడ్స్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు కరాటే మాస్టర్ శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థిని గుర్రం జోషిక వెపన్స్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి గ్రాండ్ ఛాంపియన్షిప్ అందు కుందన్నారు. విద్యార్థిని జోషికను మాస్టర్ మైండ్ స్కూల్ కరస్పాండెంట్ ఈర్లదిన్నె లావణ్య రంగారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించి మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షిం చినట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
బుధవారం | నవంబర్ 27, 2024 | www.navatelangana.com

ఈవీఎంలు ట్యాంపరింగ్ చేయబడవు : కలెక్టర్

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్

ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం) ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికలలో 'పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీబీ.వరాల్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను పరిశీలించి, ఈవీఎం ట్యాంపరింగ్‌పై పిటిషనర్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని తెలిపారు. 'ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంల ట్యాంపరింగ్ గురించి ఎవరూ అనుమానం వ్యక్తం చేయరు. కానీ ఓటమి జరిగినప్పుడు మాత్రమే ట్యాంపరింగ్ జరిగిందని అనడం సరైన దృష్టికోణం కాద'ని ధర్మాసనం వ్యాఖ్యానించిందని, ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవీఎంల విశ్వసనీయతను ప్రశ్నించే అస్థిరతను ఎత్తి చూపిందని తెలిపారు. ఓటర్లందరూ ఎన్నికల ప్రక్రియను విశ్వసించాలని, భారత ఎన్నికల సంఘంపై నమ్మకం కలిగి, ప్రజాస్వామ్య ప్రాతిపదికగా నిర్వహించే ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-తెలకపల్లి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గట్టురాయిపాకుల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన, భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ బాల గౌడ్, రాముడు, నాయకులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీఓ వెంకట్ పాల్గొన్నారు.

గుప్త నిధుల కోసం పురాతన విగ్రహం ధ్వంసం



నవతెలంగాణ-కోడేరు

నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రంలోని ఉమామహేశ్వర శివాలయ సమీపంలో సోమవారం రాత్రి పురాతన వినాయక విగ్రహాన్ని దుండగులు కంప్రెసర్ల ద్వారా ధ్వంసం చేశారు. గుప్త నిధుల కోసం పురాతన విగ్రహాల అంతం చేయడం సరికాదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దుండగులను వెంటనే గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపారు. సమాచారం అందుకున్న కోడేరు పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

'మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి'



నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని ఎత్తం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు మంగళవారం కాంప్లెక్స్ పరిధిలోని పీఎస్ మైలారం, పీఎస్ నర్సాయిపల్లి, పీఎస్ ఎత్తం న్యూ పాఠశాలను సందర్శించారు. డిసెంబర్ 4న జరుగు ఎన్ఏఎస్ పరీక్షకు విద్యార్థులను సమాయత్తం చేయాలని కోరారు. పాఠశాలలో వివిధ రకాల రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని, పరిశుభ్రంగా కూరగాయలు ఉంచుతూ నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సీఆర్పీ సాయికుమార్ ఉన్నారు.


మార్కండేయ లిఫ్ట్ ప్రాజెక్టు సందర్శన



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని సాయినపల్లి గ్రామ పరిధిలో ఉన్న మార్కండేయ లిఫ్ట్ ప్రాజెక్ట్ పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచికుల్ల రాజేష్ రెడ్డి ఆకస్మి కంగా సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే రబీ సీజన్‌లో పంటలు పండాలంటే ఈ ప్రాజెక్టు పనులను వేగంగా జరగాలని, అదేవిధంగా ఈ ప్రాజెక్టు కింద ఉన్న ఐదు గ్రామాలు ఉన్నాయి. కాబట్టి ఈ ప్రాజెక్టు పనులు పూర్తయితే ఈ ఐదు గ్రామా రైతులకు సాగునీరు అందిస్తామని తెలిపారు. కాబట్టి ఈ ప్రాజెక్టు డిసెంబర్ 15 లోపల పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మలిశెట్టి వెంకటస్వామి, అమృత్ రెడ్డి, నజీర్, పండ్లపాష, వట్టెం రామకృష్ణ, గోవింద నాయక్, వాల్యా నాయక్, లేట్ల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని తనిఖీలు



నవతెలంగాణ-పెంట్లవెల్లి

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు మండల ఎంఆర్ఓ ఎస్. జయంతి కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా వంటగదిని, స్టోర్ రూములను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ఎటువంటి అవకతవకలు లేకుండా విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా మెనూ ప్రకారం భోజనం సౌకర్యం కల్పించాలని తెలిపారు. వంటగదిని, వంట సామాగ్రి పై నాణ్యత వహించాలని అపరిశుభ్రమైన వంట సామాగ్రిని వాడితే కఠిన చర్యలు తప్పవని సూచించారు. అనంతరం వారు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రాధాన్యత ఎంతో ముఖ్యమ ని భావి భారతదేశానికి తమరే భవిష్యత్తు అని వారన్నారు.

వార్డెన్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

కొల్లాపూర్ : ఎస్సీ-బీ హాస్టల్ పట్టించుకోని వార్డెన్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ డిమాండ్ చేశారు. కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్సీ-బీ హాస్టల్‌లో మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో బియ్యం ఇతర వస్తువులు బయటి వ్యక్తులకు అమ్ముకుంటున్నారని, రాత్రిపూట ప్రవేటు వాహనల్లలో తీసుకెతున్నారన్నారు. హాస్టల్ వార్డెన్ స్థానికంగా లేకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సమయపాలన పాటించని వార్డెన్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావున తక్షణమే ఆయనకున్న ఇన్చార్జి హాస్టల్‌ను తీసేసి ఆయనపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్తీక్, రీహమాత్, మసుమ్‌పాల్గొన్నారు.



వెంకటేశ్వర కాటన్ మిల్లు ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-కల్వకుర్తి

మండలంలోని తుర్కలపల్లి గ్రామ సమీపంలో ఉన్న వెంకటేశ్వర కాటన్ మిల్‌ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్.రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పత్తి విక్రయించడానికి వచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పత్తి ధరలను అడిగి తెలుసుకున్నారు.అలాగే సీసీఐ అధికారులతో మాట్లాడి రైతులకు మద్దతు ధర ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మిల్లు యజమాని గోపిరెడ్డి రామిరెడ్డితో మాట్లాడి రైతులకు మద్దతు ధర అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ఆయన వెంట కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు, కల్వకుర్తి యువజన కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్, కొండారెడ్డిపల్లి కాంగ్రెస్ నాయకులు వేమారెడ్డి తదితరులు ఉన్నారు.

కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలను విడాలి

- ప్రజా సంఘాలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు కూలీల వ్యతిరేక విధానాలను విడనాడాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, రైతు, కూలీల, కార్మికుల వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ దేశవ్యాప్తంగా మంగళవారం అన్ని జిల్లా కేంద్రాలలో నిరసనలు జరుగుతున్న సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ తెలంగాణ రైతు సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, తెలంగాణ రైతు సంఘం





జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు రైతులు కూలీలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఐక ఉద్యమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని, అందులో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. రైతు వ్యవసాయ చట్టాలు నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాటం జరిగి నాలుగేళ్లు గడుస్తున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయని, దేశవ్యాప్తంగా రైతాంగం పండించిన పంటలకు డాక్టర్ స్వామినాథన్ సిఫారసుల ప్రకారంగా 50శాతం పెట్టుబడి కలిపి మద్దతు ధరలు నిర్ణయించి పార్లమెంటులో చట్టం చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అమలవుతున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని దినాలు రెండు వందలకు పెంచాలని రోజుకూలీ రూ.600 ఇవ్వాలని, ఆహార భద్రతా పథకాన్ని అకడ్బందీగా అమలు చేసి రేషన్ దుకాణాల ద్వారా 12 రకాల వస్తువులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పొదిల రామయ్య, జి.అశోక్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు మధు, సీఐటీ నాయకులు సురేష్, సత్యనారాయణ, ఆది రాములు, నాగర్‌కర్నూల్ పట్టణ సీపీఐ(ఎం) మాజీ ఎంపీటీసీ యాదయ్య, సీఐటీయూ కార్మికులు రైతులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఏపీ మల్లయ్య అన్నారు. రైతు సంఘం, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీల పిలుపుమేరకు మంగళవారం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ స్థాయిలో కల్వకుర్తి బస్టాండ్ దగ్గర నిరసన చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సి.ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి, జిల్లా నాయకులు కిషోర్, రైతు సంఘం మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు రాములు, జగన్, పులిజాల కిరణ్, రైతులు పెంటయ్య, అశోక్, సీఐటీయూ నాయకులు బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం



నవతెలంగాణ-కల్వకుర్తి

పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ మై భారత్-యువజన, క్రీడాల సర్వీసుల శాఖ సహకారంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి హాజరై మాట్లాడారు.కార్యక్రమంలో సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్, ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వేణు, లెక్చరర్స్ సదానందం గౌడు, రమాకాంత్, మహబూబ్ అలీ, లక్ష్మికాంత్, భీమేష్, రాజేష్, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ జిల్లా అంబేద్కర్ విగ్రహం ముందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని భారతదేశంలోని అనేక కులాల, మతాల, భాషల జాతులను ఒకే విలువతో కూడినటువంటి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ అన్నారు. కార్యక్రమంలో శ్రీను, మనోజ్, కృష్ణ, రాములు, చంద్రయ్య, భీముడు, మధు, లక్ష్మణ్, నాగరాజు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండలం కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలదండ వేసి కేవీపీఎస్ నాయకులు వివిధ సంఘాల నాయకులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, తిమ్మస్వామి, మాజీ ఎంపీటీసీ రాజు, గోపాల్, లక్ష్మయ్య, శ్రీరాములు, లింగస్వామి, పీవీ. రావు, మాల మహానాడు నాయకులు గోవురాజు, మూలే రాముడు, బీజ్జ వెంకటేష్, తైలం శ్రీనివాస్, ములే లాలు, గట్టు వెంకటస్వామి పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలో నాగర్‌కర్నూల్ జిల్లా స్వేరోస్ ఆధ్వర్యంలో 75వ భారత రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్, అంబేద్కర్ పూలే సంఘం నాయకులు గుగ్గిల ప్రకాష్, రాష్ట్ర దళిత నాయకులు కొమ్ము ఆనంద్, దళిత సంఘం జిల్లా నాయకులు రెడ్డపాకుల పరమేష్, చెన్నయ్య, రెడ్డపాకుల మల్లేష్ బాబు, మండల దళిత నాయకు లు బారిగారి బాలరాజ్, జిల్లా సోషల్ మీడియా కమాండర్ సంపత్ కుమార్, వెంకటయ్య నవీన్ ఉన్నారు.

ఊరుకొండ : భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిందని.. మానవ జాతి మనుగడకు ఊపిరి పోసింది అంబేద్కర్ అని మండల తహసిల్దార్ రామ్‌కోటి అన్నారు. మంగళవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసిఘనం





గా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీను, ఆర్ఐ రాఘవేందర్, సిబ్బంది శ్రీదేవి, సురేష్, రవి, సత్యం, నీలమ్మ ఉన్నారు.


పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామంలో కవి, గాయకుడు డాక్టర్ గాదరి చంద్రశేఖర్ భార్య గాయకురాలు లింగమ్మల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల సమక్షంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే కల్వకల్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కల్వకోల్‌లో యువక బృందం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

బిజినేపల్లి : మండల పరిధిలోని గంగారం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా 75వ రాజ్యాంగ ఆమోదిత దినాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్, ఉపాధ్యాయులు శ్రీధర్, రత్నశేఖర్, రాజప్ప, మహమూద్, అశోక్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, ఇందుమతి విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని నంది వడ్డేమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంత రెడ్డి అధ్యక్షులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో క్లాస్‌మెంట్ క్లబ్ ఫౌండర్ అధ్యక్షులు వాస రాఘవేంద్ర పంపిన టెన్త్ క్లాస్ స్టడీ మెటీరియల్‌ను హెచ్ఎం క్లాస్‌మెం ట్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ రెడ్డి, బిజినపల్లి మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, వై.పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : భారత రాజ్యాంగం పార్లమెంటులో ఆమోదం పొంది 75ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కోడేరు మండలం ఎత్తం గ్రామంలో బస్టాండు కూడలిలో అంబేద్కర్ విగ్రహం దగ్గర గ్రామ యువకులతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బహుజన సేన నాయకులు చక్కెర్ల రాజేష్, కురుమయ్య, గడ్డం సురేందర్, చక్కెర్ల నీలకంఠం, ఎల్లపోగు రాజు, వెంకట్, బ్రహ్మం, రామస్వామి, శివ, కృష్ణయ్య, ఓంకార్, గౌతమ్, రవి, రమణ పాల్గొన్నారు.

వెల్దండ : మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణ రత్నం, టీచర్స్ పుష్పలత, సునంద, శ్వేత కుమారి, స్వప్న, యాస్మిన్ సుల్తాన తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ : జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్ని మాల సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన





నివాళులు అర్పించారు. అలాగే గత నెలలో జిల్లా కేంద్రంలో జరిగిన మాలల ఆత్మగౌరవ సభ విజయవంతమైన సందర్భంగా ఎమ్మెల్యేను మాల సంఘాల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే డిసెంబర్ ఒకటో తేదీన సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహ గర్జన వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. మాలల సింహ గర్జనకు నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రతి మండలం గ్రామం పల్లెల నుంచి మాలలు అధిక సంఖ్యలో పాల్గొని ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల సత్తాచాటాలని మాల మహానాడు నాయకులు మాలల సింహగర్జన కన్వీనర్ డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య కోరారు. కార్యక్రమంలో డాక్టర్ శంకరయ్య, మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి వెంకటేష్, జెట్టి శ్రీనివాసులు, పాతుకుల శ్రీశైలం, జెట్టి చంద్రయ్య, చింత సత్తి, బిసమల్ల ఆనంద్, ప్రభాకర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండలంలోని తిమ్మాజీపేట, ఇప్పలపల్లి గ్రామాలలో మంగళవారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచికుల్లా రాజేష్ రెడ్డి పర్యటించారు. భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవాన్ని నిర్వహించి నివాళులు అర్పించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, వివేక్ రెడ్డి, దానం బాలరాజు, షేక్ ముబారక్, రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగ సాయిలు తదితరులు ఉన్నారు.













గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని అల్లిపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణానికి 20లక్షల వ్యయంతో శంకుస్థాపన, అదేవిధంగా 8.4లక్షల వ్యయంతో హైమాక్స్ లైట్స్, అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ కింద 30లక్షల వ్యయంతో సీసీ రోడ్ల ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా ఈ నెల 30న పాలమూరులో జరిగే మహాసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనున్నారు. ఈ మహాసభలో ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఇంకా ఎవరికైతే రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతు భీమా, పింఛన్లు రాలేదు. ముఖ్యమంత్రి పాలమూరు మహాసభలో పెన్షన్లపై ఇందిరమ్మ ఇండ్లపై హామీ ఇవ్వబోతున్నారని తెలిపారు. అదేవిధంగా మన ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు చేరువయ్యే విధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జి.కథలప్ప, ఎమ్మార్వో జనంపల్లి శ్రీరాములు, మండల వ్యవసాయ అధికారి నీతి రెడ్డి, ఏపీఎం రజిత, సింగిల్ విండో మాజీ చైర్మన్ అల్లిపూర్ వెంకటస్వామి, వట్టెం మాజీ సర్పంచ్ అమృత్ రెడ్డి, బిజినేపల్లి మాజీ సర్పంచి గంగన మోని తిరుపతయ్య, సాయింపల్లి మాజీ సర్పంచి అవంతి శంకర్, డీసీసీ ఉపాధ్యక్షులు ఎండి.ముక్తార్, మైనార్టీ జిల్లా సెక్రెటరీ నజీర్, ఆదివాసి గిరిజన రాష్ట్ర నాయకులు వాల్య నాయక్, గోవింద నాయక్, బంగారి పర్వతాలు, పండ్లపాష తదితరులు పాల్గొన్నారు.

'కష్టాల్లో ఉన్నవారికి అండగా కాంగ్రెస్'



నవతెలంగాణ-ఊరుకొండ

కష్టాల్లో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని జకినాలపల్లి మాజీ ఉపసర్పంచ్‌లు తలసాని కృష్ణారెడ్డి, చంద్రయ్యలు అన్నారు. మంగళవారం మండలం జకినాలపల్లి గ్రామంలో ఉమ్మెత్తల జంగయ్య కుమారుడు ఉమ్మెత్తల ప్రకాష్‌కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.10,500 చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు అంజన్ రెడ్డి, మహేష్, యాదగిరి గౌడ్, కృష్ణయ్య, కిషోర్, కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపూర్‌లో 40 గొర్రెలు చోరీ

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన నెంట మాసయ్యకు చెందిన 40 గొర్రెలు సోమవారం అర్ధరాత్రి చోరీకి గురయ్యాయి. వివరాల్లోకి వెళితే.. మాసయ్య తన గొర్రెలను గ్రామంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ఇంటి సమీపంలో దొడ్డి ఏర్పాటు చేసి దొడ్డిలో రోజు మాదిరిగానే ఉంచారు. సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు దొడ్డిలోని దాదాపు 40గొర్రెలను అపహరించారు. రోజు మాదిరిగా మంగళవారం ఉదయం దొడ్డి వద్దకు వచ్చిన మాసయ్యకు 40 గొర్రెలు చోరీ గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు.

అంగన్వాడీ భవననిర్మాణ భూమి పూజ

నవతెలంగాణ-తాడూర్

అంగన్వాడీ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి తాడూర్ అంగన్వాడీ భవనానికి భూమి పూజ చేశారు.మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల భవన సముదాయంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా విజయోత్సవలో భాగంగా అంగన్వాడీ భవనాని నిర్మించాలని ఉద్దేశంతోనే పూజ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కాంగ్రెస్ నాయకులు చంద మల్లయ్య, యారా రమేష్, మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెన్నుపోతల పర్వతాలు, మల్లేష్, వెంకటయ్య, ఎంపీఓ బ్రహ్మచారి, అంగన్వాడీ సూపర్వైజర్ వనిజ, ఏపీఎం చంద్ర, సిద్ధార్థ, పంచాయతీ కార్యదర్శి పవన్





కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో మంగళవారం అంగన్వాడీ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి విద్యార్థులకు త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని సదర్ కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం ప్రైమరీ పాఠశాలను సందర్శించి పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, నాయకులు వివేక్ రెడ్డి, రవీందర్ రెడ్డి, దానం బాలరాజ్, షేక్ ముబారక్, భాస్కర్ రెడ్డి, నాగసాయిలు, మల్లయ్య గౌడ్ తదితరులు వున్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

- డీఎస్పీ ఎన్.లింగయ్య



నవతెలంగాణ - నారాయణపేట

1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించిందని, అందుకు ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని అంగీకరించిన (Indian Constitution day) రోజుగా జరుపుకుంటామని డీఎస్పీ నల్లపు లింగయ్య అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, భారత రాజ్యాంగ పీఠికను పోలీస్ అధికారులు సిబ్బంది చదివారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని అధికారంకంగా ఆమోదించినందున ఈ రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని, అప్పటినుంచి మనం గణతంత్ర దేశంగా మారం అని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించిన డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా పిలుస్తామని అన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం అని ఇది ప్రజలకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి హక్కులను అందిస్తుందని తెలిపారు. మన హక్కులు బాధ్యతలు గుర్తు చేసుకోవాలని భారత రాజ్యాంగం ఇచ్చిన విలువలను కాపాడుకోవాలని, రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత దానికనుగుణంగా నడుచుకోవాలని డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, ఎస్బి సిఐ రామ్ లాల్, ఎస్ఐ లు శివశంకర్, నరేష్, వసంత, సునిత, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం పౌరుల ప్రాథమిక హక్కు

- జూనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ ఉమర్



నవతెలంగాణ - నారాయణపేట

భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు కల్పించిందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ మహమ్మద్ ఉమర్ అన్నారు. మంగళవారం నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా సంవిధాన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26న జాతీయ రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. భారత రాజ్యాంగం న్యాయ వాదుల స్వర్గమని జీవితానికి వ్యక్తిగత స్వేచ్ఛకు అంతర్ లీనమైందని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ ప్రాథమిక హక్కులు కల్పించిందని తెలిపారు. భారత రాజ్యాంగంలో 1213 ఆర్టికల్స్ ఉన్నాయన్నారు. ఏపీపీ సురేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కులు కల్పించిందన్నారు. భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని అన్నారు. చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి మాట్లాడుతూ నిర్దిష్ట నియమాల సముదాయమే భారత రాజ్యాంగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ హౌజి, సుదర్శన్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలు అవలంబించడం వలన డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగానికి ముప్పు వాటిల్లు తోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ ,సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, నరసింహ అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. సర్వ సత్తాక, సామ్య వాద, ప్రజా స్వామిక, గణతంత్ర, సార్వభౌమాధికారమను ప్రజలకు అంకితం చేస్తున్న భారత రాజ్యాంగమును మనువాద, తిరోగమనశక్తులు మార్చే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. మనువాదంతో దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని కుట్ర జరుగుతుందని విమర్శించారు .మనవాద రాజకీయాలను ఓడించాలని, భారత రాజ్యాంగాన్ని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్, అంజయ్య గౌడ్ మాట్లాడారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు దస్తప, శివకుమార్, ప్రకాష్, గోవిందు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్



భారతదేశంలో రాజ్యాంగం ద్వారా ప్రతి మతానికి ప్రతి కులానికి రాజకీయపరంగా ఆర్థికంగా సామాజికంగా స్వేచ్ఛ ఉందని తహసీల్దార్ చింతా రవి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ అధ్యక్షులు కొక్కు శంకర్ , తహసీల్దార్ చింత రవి తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ చింతా రవి , స్థానిక మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, జోగిని వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ హజమ్మ , దుర్గం శ్రీను , కొక్కు శంకర్ తదితరులు మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగం ద్వారా ప్రతి మతానికి ప్రతి కులానికి రాజకీయపరంగా ఆర్థికంగా సామాజికంగా స్వేచ్ఛ వెనకబడ్డ భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించడం జరిగిందన్నారు మహిళలకు రాజ్యాంగం ద్వారా ఉపాధి ప్రతి ఒక్క దాంట్లో సమానంగా అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి కొండన్ భరత్ కుమార్, మాజీ సర్పంచ్ ప్రకాష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి , సామాజిక కార్యకర్త నారాయణ . మాజీ ఉప సర్పంచ్ కొండన్ గోపాల్ . తరుణ్ రెడ్డి , సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ . మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సాయిలు ఆర్.దశరథ్ ప్రశాంత్ పరశురాం తోపాటు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - మరికల్





మరికల్ మండలం తీలేరు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగిందని తెలిపారు. అందుకుగాను ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీని భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. 1950 జనవరి 26 రాజ్యాంగాన్ని అమలుపరచుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ - నారాయణపేట

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించే క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో ఎంపిక చేయబడిన అర్హులైన క్రైస్తవ అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వంచే గౌరవ సత్కారము పొందుటకు అర్హులైన క్రైస్తవ అభ్యర్తుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవని జిల్లా మైనార్టీల సంక్షేమ అధికారి ఎం ఏ రషీద్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. సామాజిక సేవారంగం, విశిష్టమైన వైద్య సేవలు, విద్యాబోధన, సాహిత్యం, కళలు, క్రీడా రంగాలలో 10 సం.ల పైబడి విశేష మయిన సేవలు అందించిన క్రైస్తవులు ,విద్య, వైద్య, సామాజిక సేవా రంగాలలో 30 సం.లు దిగువ సేవ చేస్తూ ఉన్నటువంటి క్రైస్తవ సంస్థలు గౌరవ సత్కారం అందు కొనుటకు అర్హులు.దరఖాస్తు చేయగోరు అభ్యర్థులు సంస్థలు తమ నామినేషన్ నిర్ణీత నమూనాలో పంపుటకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారికి తమ దరఖాస్తులను తేది:5.12.2024 వరకు అందజే యాలని, నామినేషన్లు tscmfc.in అంతర్జాలంలో గాని లేదా జిల్లా మైనా రిటీల సంక్షేమ అధికారి నారాయణపేట జిల్లా కార్యాలయంలో గాని పొంద వచ్చునని పేర్కొన్నారు. ఇతర వివరాలకు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి కార్యాలయం, కలక్టర్ కాంప్లెక్స్ నారాయణ పేటను సంప్రదించాలని కోరారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై..సంఘటితంగా పోరాడుదాం

- ప్రజా సంఘాల నాయకులు

నవ తెలంగాణ - నారాయణపేట

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై సంఘటితంగా పోరాడుదామని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చ, జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కార్యదర్శి జీ. వెంకట్రామా రెడ్డి, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ.రాము, జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. నారాయణపేట పురవీధుల గుండా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన సభ కు ఏఐపీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.యాదగిరి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తాలుగా సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ రాము, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామారెడ్డి, ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సలీం, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, టీయూసీఐ జిల్లా అధ్యక్షులు కిరణ్ , సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్య గౌడ్, టీయూసీఐ జిల్లా కార్యదర్శి బీ.నరసింహ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొని తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చులకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాటం చేస్తున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్ల వల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రత , సామాజిక భద్రత , 8 గంటల పని దినం దినం, ట్రేడ్ యూనియన్ హక్కు వంటి హామీలను రద్దు చేస్తున్నారన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మిక సంఘాలు సంవత్సరాలుగా పోరాడుతున్నాయని, కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ 2024 నవంబర్ 26వ తేదీన నిరసన కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలని ఎస్ కే యం, కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని పేర్కొన్నారు. పంట ఖర్చు పెరుగుతున్న 12:15 శాతం కంటే అధికంగా ద్రవ్యోల్బణం పరిస్థితుల్లో నిత్యవసర వస్తువులను కొనుగోలు చేయలేని దుస్థితి కొనసాగుతుందని, అయినా పంట మద్దతు ధరలను ప్రతి సంవత్సరం 2-7 శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెంచుతుందన్నారు. 2024 - 2025 సంవత్సరానికి 5.35 శాతం పెంచి వారికి



క్వింటాల్‌కు రూ.2,300 మద్దతు ధరను నిర్ణయించిందని, మద్దతు ధరలను అమలు చేయడం లేదని అన్నారు. అన్ని పంటల ఉత్పత్తి ఖర్చులకు 50 శాతం సీ 2ం50 కలిపి మద్దతు ధరలను ప్రకటించాలన్నారు.చట్టబద్ధ కొనుగోలు హామీ ఇవ్వాలని, లేబర్ నాలుగు కోడ్లను రద్దు చేయాలని, కాంటాక్ట్ విధాన్ని నిషేధించాలి, రైతులందరికీ పూర్తిగా పంట రుణాలను మాఫీ చేయాలి, కనీస వేతనం నెలకు రూ. 26 వేలు, పెన్షన్ రూ.10 వేలు అందరికీ ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ ఆపాలని, రక్షణ రైల్వే ఆరోగ్యం విద్య విద్యుత్ ప్రవేటికరించవద్దు అని, గృహాలకు ఉచిత విద్యుత్తు 300 యూనిట్స్ వరకు ఇవ్వాలన్నారు. స్మార్ట్ మీటర్లను పెట్టవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలొ ఏఐపీకేఎస్, జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, కొండ నరసింహులు,వెంకట్‌రెడ్డి ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు జిల్లా కోశాధికారి హాజీ మలాంగ్, మండల అధ్యక్ష కార్యదర్శులు నారాయణ, టీయూసీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏ నరసింహ, సీపీఐ, ఎంఎల్ మాస్ లైన్ పార్టీ టౌన్ కార్యదర్శి, కెంచ నారాయణ, సయాకార్యదర్శి అంజి, సాదిక్, సలీం,దస్తప్ప, అశోక్, పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ జిల్లా అధ్యక్షులు సాయి, జిల్లా కార్యదర్శి, అజయ్ బాలు, శ్రీకాంత్,రైతులు చెన్నప్ప, కనక రాయుడు, రాములు, రాజు, రవి,కార్మికులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సహకరించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ - ధన్వాడ

గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన సౌలభ్యంకు , ప్రజావసరాల దృష్ట్యా ప్రస్తుత గ్రామ సచివాలయం శిధిలావస్థలో ఉన్నదని గ్రహించి అధునాతన హంగులతో ప్రత్యేక చొరవ చూపించి రూ.20 లక్షల నిధులతో కిష్టాపూరు గ్రామంలో గల ప్రభుత్వ స్థలం సర్వే. నంబర్ 142 లో నూతన గ్రామ సచివాలయ నిర్మాణమునకు శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సచివాలయ నిర్మాణం నాణ్యతతో నిర్మించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ, గ్రామ ప్రజలందరు అభివృద్ధి విషయంలో ఏకతాటి పై ఉంటూ గ్రామాభివృద్ధికి సహకరించాలని, కిష్టాపూర్ గ్రామంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని గ్రామాభివృద్ధి పథకాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని తెలిపారు. ప్రజానేత చిట్టెం.పర్ణిక రెడ్డి కిష్టాపూర్ గ్రామంలో పాత సచివాలయం ఉన్న విషయం తెలుసుకొని నూతన గ్రామ సచివాలయం మంజూరి చేసి భూమిపూజ చేయడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సదాశివ రెడ్డి , సింగిల్విండో అధ్యక్షుడు వెంకట్రామరెడ్డి ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కె.నరహరి ముదిరాజ్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు .జి.రాజేం దర్ రెడ్డి, మాజీ సర్పంచ్ .చిట్టెం. దామోదర్ రెడ్డి, గోపాల్‌రెడ్డి , జగన్నాథ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆంజనేయులు, డీలర్ వెంకట్ రెడ్డి , శ్రీనివాస్ యాదవ్,రాజన్న,రాఘవేందర్ రెడ్డి,కేశవ రెడ్డి, గంగాధర్ రెడ్డి, వెంకట్రాములు, రహీమ్, దైవం, ప్రభుత్వ అధికారులు డీఆర్‌డీఏ అధికారి మొగిలయ్య, పంచాయత్ రాజ్ శాఖ అధికారులు , ఏఈ ప్రవీణ్ కుమార్ , గ్రామ సచివాలయ కార్యదర్శి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ - మరికల్

మండలంలోని పూసలపాడు గ్రామంలో రూ. 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ప్రతి గ్రామానికి నూతన గ్రామపంచాయతీ భవనాలను నిర్మిం చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి

పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బి వీరన్న, పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, పీ. రఘు, రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పూసలపాడు గ్రామస్తులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలందించాలని జిల్లా పోలీస్ కార్యాలయ ఏ ఓ సతీష్ కుమార్ అన్నారు. భారత రాజ్యాంగం ఆమోదించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు అదేశాల మేరకు రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఏ.ఓ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా సిబ్బంది చే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఎస్బీ, డీసీ ఆర్బీ, సీసీ ఎస్ ఎస్సై లు శ్రీనివాస్, ర జిత, విజయ కుమార్, సీసీ లోహిత్, సూపరింటెండెంట్ నాయీం ,డీపీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తూముకుంటలో..

అయిజ మండలంలోని తూముకుంటలో 76 వ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పెద్ద సామిల్, చిన్న అంజనేయులు, కర్రెన్న, సతీష్ కుమార్, జయన్న, రవి, చిట్టెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ..

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ వీరన్న ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల సమర్పించే నివాళులర్పించారు.ఈ సందర్భంగా పౌరశాస్త్ర అధ్యాపకులు నరసింహులు మాట్లాడుతూ నవంబరు 26, 1949లో భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమో దించిందన్నారు. భారత రాజ్యాంగం మాత్రం 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చిందని అందుకే నవంబరు 26ను భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవంగాను, జనవరి 26ను రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినోత్సవంగాను మనం జరుపుకుంటున్నట్లు తెలిపారు. బండ్ల దేవేందర్ రెడ్డి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఇటిక్యాల

ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ బెటాలియన్‌లో మంగళవారం కమాండెంట్ శ్రీ ఎస్ వీ సాంబయ్య ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆమోదిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ సాంబయ్య బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం సిద్ధించడానికి ముఖ్య కారకులైన బీఆర్ అంబేద్కర్ తన బాల్యం నుంచి ఎన్నో కష్టాలు, అవమానాలను చవిచూ శారన్నారు. న్యాయవాద వృత్తిని చేపట్టి మనకు రాజ్యాంగాన్ని అందించడంలో కీలకపాత్ర పోషించారన్నారు. భారతదేశంలో



జోగులాంబ గద్వాలలో..

ప్రజాస్వామ్య ప్రభుత్వం నడవడానికి భారత రాజ్యాంగమే ప్రధాన కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్‌లు కే సుబ్రహ్మణ్యం , శ్రీనివాస్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు రాజు, ఆర్పీ సింగ్,వెంకటేశ్వర్లు , రమేష్ బాబు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26ను పురస్కరించుకొని విద్యార్థులచే భారత రాజ్యాంగ పీఠిక పై ప్రతిజ్ఞ చేయించారు. .ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జీ. కృష్ణ మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాష్ట్రపతిచే రాజ్యాంగం ఆమోదం పొందిందని, దీన్ని రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామాంజనేయులు గౌడ్, భాగ్యలక్ష్మి మరియు అధ్యాపకులు నరసింహులు, దేవసేనారెడ్డి ,తిమోతి, శ్రీనాథ్, కమలహాసన్ ,జయరాం, ఇష్తికర్ మరియు అధ్యాపకతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు

- జూనియర్ సివిల్ జడ్జీ మిథున్ తేజ

నవతెలంగాణ - అలంపూర్

భారత రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరూ సమాన హక్కులు కలిగి ఉన్నారని జూనియర్ సివిల్ జడ్జీ మిథున్ తేజ అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ 75 వ దినోత్సవాన్ని, అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జీ, అలంపూర్ తాలూకా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మిథున్ తేజ ఆధ్వర్యంలో అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి వ్యక్తికీ స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాత్రుత్వం కల్పించిందని అన్నారు. విద్యార్థి దశ నుంచి రాజ్యాంగం కలిపించిన మౌలిక సుత్రాల పట్ల అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్, న్యాయవాదులు ఈదుర్ బాషా, తిమ్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజేశ్వరి, కిషన్ రావు, కరుణాకర్ రావ్, వెంకటేష్, మధు, ఉమాపతి, కళాశాల అధ్యాపకులు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



అలంపూర్‌లో..





మాగనూరులో మరోసారి ఫుడ్ పాయిజన్

- 40 మంది విద్యార్థులకు అస్వస్థత
- ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ - మాగనూర్

మాగనూరులో మరోసారి ఫుడ్ పాయిజన్ అయి 40 మంది విద్యార్థులకు అస్వస్థత గురి కావడంతో ఆస్పత్రికి తరలించారు. మండల కేంద్రంలోనిజెడ్పీ హైస్కూల్లో పది రోజుల క్రితం ఫుడ్ పాయిజన్ సంఘటన రాష్ట్రాన్ని కదిలించింది. మళ్లీ మంగళవారం మరోసారి అదే పాఠశాలలో ఫుడ్ పాయజన్ కావడంతో ఒక్కసారిగా మాగనూరు మండల కేంద్రం ఉలిక్కి పడింది. దాదాపు 40 మంది విద్యార్థులు ఫుట్ పాయిజన్ కావడంతో చికిత్స పొందుతున్నారు. స్థానిక దవఖానలో పలువురు విద్యార్థులను.. మక్తల్‌కు పలువురుని చికిత్స నిమిత్తం పంపించినట్లు తెలుస్తోంది. మంగళవారం మధ్యాహ్నం పాఠశాలలో విద్యార్థులకు వంకాయ సాంబార్‌తో కూడిన ఆహారాన్ని అందించారు. తిన్న కాసేపటికి విద్యార్థులకు తలనొప్పి, విరోచనాలు, కడుపునొప్పి అంటూ బాధ పడ్డారు. తహసీల్దార్‌తో పాటు పలువురు పాఠశాలలో భోజనం చేసిన వారికి ఏమి కాలేదని విద్యార్థులకు మాత్రమే ఇలా జరిగింది.. కొద్దిరోజుల క్రితమే ఇదే పాఠశాలలో 100 మంది పైగా ఫుడ్ పాయిజన్ కావడంతో సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు.. కలెక్టర్ పలుమార్లు మాగనూరు కు వెళ్లి విచారణ చేపట్టారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పలువురి అధికారులను సస్పెండ్ చేస్తూ.. మరి కొందరికి షోకేస్ నోటీసులు సైతం జారీ చేశారు. అయినా కూడా మరోసారి ఫుడ్ పాయిజన్ కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలను పాఠశాలకు పంపించాలా వద్దా అని సందిగ్ధంలో పడినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. మక్తల్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను మాజీఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పరామర్శించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



నవతెలంగాణ - మక్తల్

ముఖ్యమంత్రి సహాయ నిరుపేదలకు వరం అని, అత్యవసర పరిస్థితిలో ఉన్న నిరుపేదలకు సంజీవని లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్ అన్నారు. మంగళవారం మక్తల్ మండలంలోని జక్లేర్, గుడిగండ్ల, కర్ని తదితర గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్ అందజేశారు.కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

నాణ్యమైన భోజనం అందించండి : ఎంఈఓ

నవ తెలంగాణ - ఊట్కూర్

విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం వండించాలని ఎంఈఓ రామచంద్రాచారి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని యూపీఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల , ఉర్దూ మీడియం పాఠశాలను మండల విద్యాధికారి తనిఖీ చేశారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యాబోధనలు చేస్తున్నారని పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని వండించాలని వంట నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్య బోధనలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని మొగ్దుంపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు.

తమ భూములను రక్షించండి..

నవ తెలంగాణ - క్రిష్ణా

గుడెబల్లూర్ గ్రామ భూ బాధిత రైతులు తమకు ప్రభుత్వం దశాబ్దాల క్రింద కేటాయించిన అసైన్ భూమిని మాజీ లక్ష్మీనారాయణ నుంచి తమకు ఇచ్చే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కృష్ణ మండల గుడెబల్లూర్ గ్రామ రైతులు మంగళవారం తెలిపారు, ఈ సందర్భంగా రైతులు, నాయకులు విలేకరులతో మాట్లాడుతూ 1988లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీ సిఫారసుల మేరకు మురహార దొడ్డి గ్రామ శివారులో తిమ్మక్క చిట్టి శాంతప్ప, బసవరాజ్ ముగ్గురికి సర్వే నంబర్ 169 లో 10 ఎకరాల 12 గంటలు ప్రభుత్వం భూములు కేటాయించారని, కరువు సమయంలో తాము వలస వెళ్లడంతో అదే అదునుగా చేసుకొని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా కొత్తగా ధరణి పోర్టల్ తీసుకువచ్చిన సమయంలో అక్రమంగా మాజీ డిఐజి లక్ష్మీనారాయణ తమ భూమిలను ఆక్రమించి బినాముల పేరు మీద పట్టాలు చేసుకున్నారని వాపోయారు. సందర్భంగా భూములు కోల్పోయిన రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీలకు ఈ విషయంపై ఫిర్యాదు చేయడంతో మంగళవారం నారాయణపేట డీఎస్పీ లింగయ్య విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని భూములను పరిశీలించి తగు చర్యలు చేపడతామని వెల్లడించారు. నాయకులు, రైతులు మాట్లా డుతూ భూమిలో విషయంలో పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం మాజీ డీఐజీకి వత్తాసు పలుకుతున్నారని, ఇందులో భాగంగా రైతుల పైన కేసులో కూడా బనయిం చారని అయితే బాధితుల రైతులు ఫిర్యాదును మాత్రం తీసుకోలేకపోతున్నారని, దీన్ని బట్టి పోలీసు వ్యవస్థ ఎవరి వెంట ఉందని స్పష్టంగా అర్థం అవు తుందన్నారు. వెంటనే తమ భూములకు పట్టాలు తమ పేర్ల మీద అమలు చేయాలని, ఈ భూములను అక్రమంగా బినామీల పేరు మీద చేసుకున్న మాజీ డీఐజీ పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు సోమశేఖర్ గౌడ్, మజ్జిగ సురేష్, ఆర్ వెంకటేష్, ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్, వీరేష్ వీరేష్, చంద్రు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
బుధవారం | నవంబర్ 27, 2024 | www.navatelangana.com

28న జాబ్ మేళా

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం తరపున డైరెక్టర్, బీసీ స్టడీ సర్కిల్, గద్వాల వారి సహకారంతో ఈ నెల 28న బీసీ స్టడీ సర్కిల్, గద్వాలలో ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాను వినూత్న ఫర్టిలైజర్స్ వారు (అబ్బాయిలకు మాత్రమే), ప్రథం ఫౌండేషన్ వారు (అమ్మాయిలకు మాత్రమే) ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పదవ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకొని ఉండాలని, ఐటీఐ నుంచి ఎలక్ట్రీషన్ తదితర వృత్తులలో శిక్షణ గలవారు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఇట్టి జాబ్ మేళాను వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 6303430789, 8309921730 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ - ధరూర్

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న తిరుమలేష్, 8వ తరగతి చదువుతున్న ఉరుకుందమ్మ నవంబర్ 21 మహబూబ్ నగర్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా రగ్బీ సెలక్షన్స్‌లో అండర్-14 బాల బాలికల విభాగంలో గద్వాల జిల్లా తరపున పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2 తేదీ వరకు మహబూబ్‌నగర్ జిల్లాలోని స్టేడియం గ్రౌండ్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో ధరూర్ పాఠశాల నుంచి తిరుమలేష్ ఉరుకుందమ్మ పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, రాఘవేంద్ర ,ఉపాధ్యాయ బృందం ఆకా ంక్షిం చారు.

సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

- బీఎస్పీ మండల అధ్యక్షులు జీ. మైఖేల్



నవతెలంగాణ - ఇటిక్యాల

ఇటిక్యాల మండలం చాగపురం గ్రామంలో భారత రాజ్యాంగంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని బహుజన్ సమాజ్ పార్టీ ఇటిక్యాల మండల అధ్యక్షులు జీ. మైఖేల్ అన్నారు. మంగళవారం ఇటిక్యాల మండలంలోని చాగాపురం గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తాలో 75 వ రాజ్యాంగ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 సంవత్సరాలను పూర్తి చేసుకుందని అన్నారు.లౌకికత్వాన్ని దెబ్బతీయడానికి కొందరు వ్యక్తులు సుప్రీంకోర్టును ఆశ్రయించి భారత రాజ్యాంగంలో ఉన్న లౌకికత్వం, సామాజిక పదాలను తొలగించాలని పిటీషన్‌లు వేయడం జరిగిందని ఆ పదా లను 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేర్చడం సరైనదని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం హర్శణీయమని అన్నారు. ఇప్పటికైనా భారత రాజ్యాం గంను మార్చలనే ఉద్దేశం ఉన్న రాజకీయ నాయకులు తమ ఆలోచనను విరమి ంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శాంసన్, ప్రేమ్, కర్రెప్ప, ఇమ్మనియేల్, గాబ్రియేల్, ప్రభు, సతీష్, సాయి, శేఖర్, వినయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దీక్ష దివాస్ విజయవంతంపై ..
సన్నాహక సమావేశం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 29న జరిగే దీక్ష దివాస్ కార్యక్రమం సన్నాహక సమావేశం మంగళవారం జిల్లా కేంద్రంలోని బీ.ఆర్.ఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో" అని నినదించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు అన్నారు. ఈ నెల 29న జిల్లా కేంద్రంలో జరిగే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయు డు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ,దీక్ష దివాస్ జిల్లా ఇన్‌చార్జీ కర్నె ప్రభాకర్ జిల్లా నాయకులతో కలిసి,సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, డా.కురవ విజయ్ కుమార్, అంగడి బస్వరాజు, మోనేష్, ఆతుకూరి రెమహన్, సంకాపురం రాముడు, కురవ ప్రేమలత పల్లయ్య, పాల్గొన్నారు

వసతి గృహాలలో పరిశుభ్రత పాటించాలి

- మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వసతి గృహాలలో పారిశుద్ధ్యంతో పాటు వంట గది, స్టోర్ రూమ్ ల నిర్వహణ బాగుండాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి/మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు.. మంగళవారం గద్వాల మండలంలోని పుటాన్ పల్లిలోని గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు వారికి మంచి ఆహారం, మెరుగైన ఆరోగ్యం, విద్య సౌకర్యం కల్పించేందుకు వసతి గృహాలలో మంచి సదుపాయాలు కల్పించాలన్నారు.3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు డైట్ ఛార్జీలు నెలకు రూ.950 నుంచి రూ.1,330 కి పెంచడం జరిగిందని, 8 నుంచి10 తరగతీ వరకు నెలకు రూ.1,100 నుంచి రూ. 1,540కి పెరిగాయన్నారు.ఇంటర్మీడియట్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయి విద్యార్థులకు నెలకు రూ.1,500 నుంచి రూ. 2,100లకు పెంచడం జరిగిందని తెలిపారు.

మెనూ ప్రకారం..
మధ్యాహ్న భోజనం అందించాలి : ఎంఈఓ

నవతెలంగాణ - ధరూర్

మండలంలోని గార్లపాడులో మంగళవారం ఎం పీహెచ్ ఎస్‌ను మండల విద్యాధికారి రవీంద్రబాబు సందర్శించి విద్యార్థుల హాజరు శాతాన్ని ,మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం చేయాలని ఏజెన్సీ వారికి సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలు పరీక్షించుట, పదవ తరగతి విద్యార్థులను వారి సిలబస్, స్పెషల్ క్లాసలకు సంబంధించి వివిధ అంశాలను విద్యార్థులతో చర్చించారు. ఎన్ ఏ ఎస్ పరీక్ష సంసిద్ధులను చేయడానికి మూడవ , ఆరవ, 9వ తరగతుల విద్యార్థులను గణిత సూత్రాలు, ఎక్కాలు అడిగి వారి సామర్థ్యాలను పరీక్షించారు. డిసెంబర్లో జరిగే ఎన్ ఏఎస్ పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీలు, వంట ఏజెన్సీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు .



ఎల్‌ఓసీ అందజేత



నవ తలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల నియోజకవర్గం గద్వాల మండల పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన జీ. వీరేష్ కు మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం ముఖ్య మం త్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1.75 లక్షల ఎల్ఓసీని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ట్రిబ్యునల్ చైర్మన్ బండారి భాస్కర్,| పీఏసీఎస్ చైర్మన్ ఎంఏ సుభాన్, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, నరేందర్ రెడ్డి, శ్యామ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ..
ప్రతిఘటిద్దాం



- రైతు, కార్మిక సంఘాల నాయకులు
- జిల్లా కేంద్రంలో రైతులు, కార్మికసంఘాల ధర్నా

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటు తీవ్రంగా నష్టపోతున్నారని, అన్ని పంటలకు మద్దతు ధరకల్పిస్తూ రుణమాఫీ చట్టం చేయాలని రైతు, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్ లో సంయుక్త కిసాన్ మోర్చ, జాయింట్ ఫ్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా పెద్ద ఎత్తున రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, జిల్లా నాయకులు ఉప్పేరు నరసింహ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బీ ఆంజనేయులు, రైతాంగ సమితి రాష్ట్ర కార్యదర్శి గోపాల్, కార్యదర్శి కృష్ణలు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్స్ వల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రత-సామాజిక భద్రత- ఎనిమిది గంటల పని దినం-ట్రేడ్ యూనియన్ హక్కు వంటి హామీలను రద్దు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్టీ నేషనల్ కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం 2024-2025 కేంద్ర బడ్జెట్ లో డిజిటల్ వ్యవసాయ మిషన్ ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందనీ, ఈ మిషన్ ద్వారా కాంట్రాక్ట్ వ్యవసాయాన్ని పాలకులు ప్రోత్సహిస్తున్నారన్నారు. 2017 సంవత్సరంలో జీఎస్టీ విధానం అమలులోకి రావడం, 2019లో కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం ద్వారా రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తికి భంగం కలిగించారని విమర్శించారు. 2024 -2025 బడ్జెట్లో ప్రక టించిన జాతీయ సహకార విధానం కార్పొరేట్లు వ్యాపారస్తులు పంటలు కోతకు రాకముందే ముందస్తు వ్యాపార లావాదేవీలతో పంటలను తమ స్వాధీనంలో ఉంచుకునే వీలు ను కల్పించిందని, దీంతో పాటు సహకార రంగంలోని రుణాలను కార్పొరేట్లకు మళ్లించటానికి తోడ్పడిందన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐ సీ ఏ ఆర్) పలు మల్టీ నేషనల్ కార్పొరేట్లతో వ్యవసాయ పరిశోధనల కోసం అనేక ఒప్పందాలు కుదుర్చుకుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగంలో ఎఫ్సిఐ, సెంట్రల్ వేర్హౌస్ కార్పొరేషన్, మార్కెట్ యార్డులను అదానీ, అంబానీ వంటి కార్పోరేట్ కంపెనీలకు అద్దెకు ఇస్తున్నారన్నారు. అనేక త్యాగాలు రక్తతర్పణతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర పాలకులు నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి అమలు చేయటానికి పూనుకుందనీ, వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానాన్ని తుంగలో తొక్కిందనీ, పారిశ్రామిక సంబంధాల కోడ్ చట్టంతో సమ్మె హక్కును కాలరాస్తుందన్నారు. సామాజిక భద్రతాకోడ్, వృత్తి సంబంధిత రక్షణ, ఆరోగ్యము -పని పరిస్థితుల కోట్లతో పీఎఫ్, ఇఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి పెట్టులా వేటు వేస్తున్నారన్నారు. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తున్నరనీ, కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెంచి దోపిడీకి హద్దుపద్దు లేకుండా చేస్తూన్నారన్నారు. దాదాపు 40 కోట్ల మంది అసంఘటితరంగ కార్మికులు ఈ లేబర్‌కోడ్ లతో బానిసత్వంలోకి నెట్టబడుతున్నారన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో వంట గ్యాస్, డీజిల్ పెట్రోల్ ధరలకారణంగా ప్రజలు నష్టపోతున్నా.. వీటిపై కనీసం చర్చ కూడా పార్లమెంట్ లో చేయనియకపోవడం బీజేపీ అహంకారానికి నిదర్శ నంగా నిలుస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు రూ.16.6 లక్షల కోట్ల అప్పులను మాఫీ చేసిందని, రైతుల అప్పులను మాఫీ చేయడానికి నిరాకరిస్తుందన్నారు. 2021 డిసెంబర్ 9న ఎస్కేయం కేంద్ర ప్రభుత్వంతో జరిగిన లిఖిత పూర్వక ఒప్పందాన్ని మోడీ ప్రభుత్వం ఉల్లంఘించిందనీ,ప్రజల జీవనోపాధిని రక్షించుకోవడానికి, ప్రైవేటీ కరణతో ఏర్పడిన దారుణ పరిస్థితుల నుంచి కార్మికులను, రైతులను ప్రజలం దరినీ కాపాడుకోవటానికి ప్రైవేటీకరణ విధానాలు ఆపాలని కోరిన అన్ని అంశా లను మోడీ పక్కన బెట్టారన్నారు. అందుకే పై అన్ని డిమాండ్‌లను నెరవే ర్చాలని కేంద్ర పాలకుల రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ దేశ వ్యాప్తంగా నిరసన, ధర్నాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో రైతు కార్మిక సంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బీ అశన్న, ఏఐటీయూసీ నాయకులు కాశీం, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి ప్రవీణ్, సీఐటీ యూ నాయకులు నరసింహ , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్య దర్శి రాజు, రైతాంగ సమితి నాయకులు నాగరాజు, బీఆర్ఎస్ వినోద్,సీఎంఎస్ రేవతి,కిష్టన్న ,మార్క్ రాజన్న, రైతు సంఘం దాసు,ట్రాన్స్ పోర్ట్,బైక్ రిక్షా, లారి హమాలీ సంఘం నాయకులు మస్తాన్, రాకేష్, వేంకట్రములు, తిమ్మప్ప, నాగరాజు పరుశారామ్ , రైతు కూలీ సంఘం వెంకన్న, మహేష్ పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై..
ఐక్యంగా ఉద్యమించాలి : సీఐటీయూ

నవతెలంగాణ - గట్టు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ సంఘటిత ఉద్యమాలకు కార్మిక వర్గం సన్నద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ పిలుపునిచ్చారు. దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం గట్టు బస్టాండ్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం రైతు వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. కార్పొ రేట్ల ప్రయోజనాల కోసం దేశ స్వతంత్రాన్ని స్వాహాలంబనను తాకట్టు పెడుతున్నదన్నారు. దేశ సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను విదేశీ స్వదేశీ పెట్టుబడుదారులకు తాకట్టు పెడుతుందన్నారు. ఇప్పటికే దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వాళ్లకు దార దత్తం చేసి వ్యవసాయ రంగాన్ని వినాశనం వైపు తీసుకెళ్లే విధంగా వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చి రైతాంగాన్ని అధోగతి పాలు చేస్తున్నదని, కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే విధంగా లేబర్ కోడులు తీసుకొచ్చిందని అసంఘటిత రంగాకార్మికులకు సంక్షేమ బోర్డు లేదు స్కీం వర్కర్లకు భద్రత లేదు కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ , క్యాజువల్ డైలీ వేజ్ రకరకాల పద్ధతిలో కార్మిక వర్గాన్ని దోపిడీకి గురు చేస్తుందన్నారు. రైతుల కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడులను, విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేలు,పెన్షన్ రూ.10000లు ఇవ్వా లని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసి ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి ఆ సంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ధరల పెరుగుదల నియంత్రించి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని, లేకుంటే రాబోయే కాలంలో సమస్యల పరిష్కారంకు రైతులు, కార్మికులు, ప్రజలు సంఘటిత ఉద్యమాలకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో జయన్న , వెంకటేశ్, శాంతప్ప , నరసింహ , ముని, మల్దకల్ ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కర్రెప్ప , మండల కార్యదర్శి ఆంజనేయులు, బద్రి ,నారాయణ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి

- తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ సృజన



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల/ఇటిక్యాల

గ్రామాలలో స్వయం ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ(పీఆర్) కమిషనర్ సృజన అన్నారు. మంగళవారం ఇటిక్యాల మండల కేంద్రంలోని ఎం.పీ.డీ.ఓ కార్యలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు, రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ(పీఆర్) కమిషనర్ సృజన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు రాజ్యాంగానికి పునాది ఒంటివని, మన దేశ అభివృద్ధికి మూలాధారమని అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రతి గ్రామంలో గ్రామ సభలను నిర్వహించి గత ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన పనులను, పథకాలను, సాధించిన విజయాలను ఈ గ్రామ సభల ద్వారా ప్రజలకు వివరించడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో రైతులు, ప్రజల అభివృద్ధి కోసం ఏ పని ఉపయోగకరమో దాన్ని గుర్తించి, అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పని చేస్తాయన్నారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పని చేస్తామన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం వర్మీ కాంపోస్టు గుంటలు, అజోలా గుంటలు, పొలం బాటలు, పశువుల కొట్టాలు, ఇంకుడు గుంటలు వంటి అనేక ఉపయోగకరమైన అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, రాబోయే రోజులలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితిని తగ్గించి, గ్రామాల్లోనే ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రజలకు స్వయం ఉపాధి అవకాశాలు అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి,అమలు చేయడానికి పనిచేస్తామని అన్నారు. అంతకు ముందు మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పశువుల కొట్టం ప్రారంభించి,ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో వర్మీ కాంపోస్టు గుం టను ప్రారంభించారు. వనమహోత్సవంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకై మొ క్కలు నాటారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత సంవిధానము ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ కాంతమ్మ, డిపిఓ శ్యామ్ సుందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, ఎం.పి.డి.ఓ అజర్ మొహిముద్దీన్, పంచాయతీరాజ్ ఈ.ఈ దామోదర్ రావు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బస్సుల కోసం విద్యార్థుల ఆందోళన



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పాఠశాలలకు వెళ్లేందుకు సమయానికి బస్సులు రావడంలేదని విద్యార్థులు ఆందోళన చేసిన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం జిల్లెడుబండ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. జిల్లేడు బండ గ్రామం వద్ద విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు నిరీక్షిస్తుండగా గద్వాల వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఆపకపోవడంతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు మాట్లాడుతూ గద్వాల జిల్లా కేంద్రంలో చదువుకోడానికి కళాశాల, పాఠశాలలకు వచ్చే విద్యార్థులు సమయానికి ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నమన్నారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించడంతో ప్రమాదాలు జరుగుతున్నయన్నారు. పాఠశాలలు, కళాశాలలకు ఆలస్యంగా వస్తుండడంతో హాజరు శాతం తక్కువ కావడంతో పరీక్షలు రాయడానికి అర్హత కోల్పోయే పరిస్థితి వస్తుందని అన్నారు. జిల్లెడ బండ, మర్లపల్లి, సంగాల గ్రామాలలో ప్రతిరోజు బస్సు ఆపకపోవడంతో విద్యార్థులు ఇంటి బాట పడుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అధికారులు స్పందించాలని విద్యార్థులు కోరారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పేర్ పరిధిలోని గోన్ పాడు గ్రామం వద్ద ఉన్న కేజీబీవీ విద్యాలయంను పీహెచ్‌సీ వైద్యాధికారిణి, డాక్టర్ ఏంజెల్ వైద్య బృందం మంగళవారం విద్యార్థులకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వాతావరణ పరిస్థితి మారడం వలన కలిగే వ్యాధులపై విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్, శ్రీదేవి, సూపర్వైజర్ విజయ భాస్కర్, ఏ ఎన్ఎం ఎలిజబెత్, స్వరూప, రేణుక, ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రప్రభుత్వం

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు



నవతెలంగాణ - అలంపూర్

కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రప్రభుత్వం కాలరాస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు అన్నారు. మంగళవారం అలంపూర్ పట్టణం ఎంపీడీవో కార్యాలయం ఎదుట అంబేద్కర్ విగ్రహం ఎదుట సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కేంద్ర కార్మిక చట్టాలను 4 కోడ్లుగావిభజించిందని విమర్శించారు. 2022 విద్యుత్ సవరణ బిల్లును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ చట్టం వల్ల తెలంగాణలో బోర్లు, బావుల దగ్గర 16 లక్షల మోటర్లు రైతులు వాడుతున్నారని మోటార్లకు మీటర్లు పెట్టి బిల్లులు వసూలు చేసే పరిస్థితి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ప్రజలు కోల్పోతారని తెలిపారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ తర్వాత పదివేల పెన్షన్ ఇవ్వాలని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను సవరించడం కేంద్రం మానుకోవాలని, రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి, రైతుల ఆత్మహత్యలు అరికట్టాలని, ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని, విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందించాలని, దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు బడ్జెట్లో నిధులు అధికంగా కేటాయించాలని, ఏడాదికి 200 రోజులు పని రోజుకు రూ.600 ల కూలీ చెల్లించాలని, ఉపాధి హామీకి ఆధార్ కార్డును అను సంధానం చేయడం మానుకోవాలని అన్నారు. మున్సిపాలిటీ పట్టణ కేంద్రాల్లో కూడా ఉపాధి హామీ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సౌర విద్యుత్తు కాంట్రాక్టులో లంచాలు ఇచ్చి అవినీతికి పాల్పడిన గౌతం ఆదాని పై సీబీసీఐడి చే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పార్లమెంటు సమావే శాలలో గౌతం ఆదాని చేసిన అంతర్జాతీయ కుంభకోణంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రజలకు తెలపాలని అన్నారు. అంతకు ముందు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ పీఠికను సామూహిక పఠనం చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈ మేలమ్మ, కెవిపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, నాగరాజు, టౌన్ అధ్యక్ష కార్యదర్శులు అయ్యప్ప, మౌలాలి, కార్యకర్తలు గంగన్న, చిన్న రాయుడు, ఎల్లన్న, శ్రీను, నడిపిన సుంకన్న, రూప, భారతి, పుష్పవతి, చంద్రకాంతమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం



నవతెలంగాణ- గట్టు : స్వాతంత్ర్యం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో ప్రజా పాలన ఏర్పడి ఏడాది పూర్తి కావస్తున్న సందర్భంగా గట్టులో ఎంపీడీఓ చెన్న య్య ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో ఘనంగా సన్మా నించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కమ్యూనిటీ ఇం కుడు గుంతలకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో , ఎంపీఓ రవి కుమార్, ప్రధానో పాధ్యాయులు నల్లారెడ్డి , ఎంఎంఎస్ మహిళా అధ్యక్షురాలు, ఏపీవో, ఏపీఎం, టెక్నికల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఉమ్మడి మహబూబ్‌నగర్

బుధవారం | నవంబర్ 27, 2024 | www.navatelangana.com

ఘనంగా ప్రజా విజయోత్సవ సంబరాలు

నవతెలంగాణ-ఊరుకొండ

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని 16 గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ సంబరాలు ఎంపీడీవో కృష్ణయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రజా పాలన.. ప్రజా విజయోత్సవాలు, భారత రాజ్యాంగం ఆమోదించబడి 75 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సదర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా వివిధ పనులను ప్రారంభించారు. ఊర్కొండపేట ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర రూ.3లక్షలతో నిర్మించు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులకు భూమిపూజ చేసినట్టు తెలిపారు. అలాగే రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమృత్ సరోవర్ క్రింద ఎంపిక చేసిన జగబోయినపల్లి, బొమ్మరాసిపల్లి, రాచాలపల్లి చెరువుల దగ్గర పరిశుభ్రతను పాటించాలని సూచించినట్లు తెలిపారు. ఎంపీవో లక్ష్మణ్ నాయక్, ఏపీవో నర్సింహా, ఈసీ కిషన్, టీఏలు రేణమ్మ, భారతమ్మ, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, ఆలయ సిబ్బంది మారుతి, ముఖ్య నాయకులు శ్రీనివాసులు, రవీందర్ గౌడ్, నర్సిరెడ్డి, మనోహర్ రెడ్డి, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

'అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి'



నవతెలంగాణ-బిజినేపల్లి

అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని (బీఆర్ఎస్పీ) బహుజన్ రిపబ్లికన్ సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ నరిగె నరేందర్ ఎంపీడీవోకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లకు అర్హత కలిగిన వారికి అనగా గుడిసె, రేకులు, మట్టిమిద్దె, లాంటివాటికి మొదట ప్రాధాన్యం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 10ఏండ్లు పేద ప్రజల జీవితాలతో ఆడుకున్నారు. కనీసం పేదవాడికి నివాసం ఉండటానికి ఇల్లు ఇవ్వలేకపోయారు. వివిధ పథకాల పేరుతో పేద ప్రజలను అనునిత్యం మోసం చేశారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ గవర్నమెంట్ పేదలపై దయవుంచి చిత్తశుద్ధితో నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. కాబట్టి నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్పీ జిల్లా నాయకులు కల్మూరు శేఖర్, వెంకటయ్య, చిన్న నాగయ్య, బాలనాగయ్య, లక్ష్మయ్య, రాములు, బాలరాజ్, ఓయూ లెక్చరర్ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని పాలెం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ టి.ప్రభాకర్ రెడ్డి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కెవికె పాలెం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయంపై ఆవశ్యకతను, లాభాల గురించి విపులంగా వివరించారు. సేద్య విభాగ శాస్త్రవేత్త కే.రామకృష్ణ, డాక్టర్ ఓ శైల కీటక శాస్త్రవేత్త, డాక్టర్ ఏ.శంకర్ ఉద్యానవన విభాగం, ఈ.జోత్స్న గృహ విభాగ శాస్త్రవేత్త, డా. బి.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం లాభాలు అలాగే వివిధ రకాల కషాయాల తయారీకి గురించి రైతులకు వివరించారు.

మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలి

- తహసీల్దార్ రామ్ కోటి

నవతెలంగాణ-ఊరుకొండ

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం అందించాలని, విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా పరిశుభ్రత పాటించాలని, సురక్షితమైన తాగునీరు అందించాలని తహసిల్దార్ రామ్ కోటి సూచించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తహసిల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, మధ్యాహ్నం భోజన నిర్వాహకులు కృష్ణమ్మ, మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



మత గ్రంథాల కన్నా రాజ్యాంగం గొప్పది

- సీనియర్ సివిల్ జడ్జి గంట కవితా దేవి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మత గ్రంథాల కన్నా రాజ్యాంగం చాలా గొప్పదని సీనియర్ సివిల్ జడ్జి గంట కవిత దేవి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యత, సంవిధాన దివాస్, జాతీయ న్యాయ దినోత్సవాలను పురస్కరించుకుని సమావేశం స్థానిక నదిఅగ్రహారం వద్ద ఉన్న పీజీ సెంటర్ గద్వాల యందు మంగళవారం నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవం, సంవిధాన దివాస్, జాతీయ న్యాయ దినోత్సవాల కార్యక్రమమును కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఘంట కవితదేవి హాజరై మాట్లాడారు. సమాజంలోని మనిషి



ఎంచుకున్న అన్ని మతగ్రంథాల కన్న రాజ్యాంగ గ్రంధం గొప్పదని, అటువంటి రాజ్యాంగం ద్వారా మన హక్కులను మనం పొందవచ్చని తెలిపారు. తులసి వనంలో తులసి మొక్కల పెరగాలని క్రమశిక్షణతో మెలగాలన్నారు. ముఖ్యంగా స్త్రీలు అన్ని రంగాల్లో అభివృద్ధి కావాలని తెలిపారు.సభా అధ్యక్షులుగా డా. చవ్వా వెంకట్ రెడ్డి ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో ఉండాలని విద్యార్థులు జీవితంలో ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజేందర్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీనివాసులు ,సీనియర్ అధ్యాపకులు అరవింద్, డా. మంగళగిరి శ్రీనివాసులు, డా గోపీనాథ్ రాథోడ్, డా మహేందర్, గణేష్, మహమ్మద్ రఫీ, నరేష్, నవీన్ గౌడ్, ఘట్టయ్య,ఆంజనేయులు, లక్ష్మయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి తీరుతాం : ఎమ్మెల్యే



జీపి భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే..

నవతెలంగాణ-వెల్దండ

కాంగ్రెస్ గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేర్చి తీరుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామంలో రూ.20లక్షలతో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళుతుందన్నారు. గ్రామలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని పేర్కొన్నారు. ప్రధానంగా రైతులు రైతు ఋణ విషయంలో ఎలాంటి అపోహలకు పోవద్దని సూచించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.20వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందన్నారు. సాంకేతిక కారణాలతో ఒకే ఇంట్లో రెండు లక్షలు రుణాలు కలిగిన వారి రుణాలు మాఫీ కాలేదన్నారు. సాంకేతిక కారణాలతో రుణాలు మాఫీ కాని వారికి ప్రభుత్వం ఈ నెలాఖరులోగా మాఫీ చేసేందుకు ప్రణాళికను రూపొందించిందన్నారు. రెండు లక్షలపైగా ఉన్న రుణాలను ప్రభుత్వం త్వరలో మాఫీ చేస్తున్నారు. ప్రజలందరూ ప్రభుత్వానికి సహకరించాలని ప్రజలను కోరారు. అనంతరం ఇటీవల మృతి చెందిన దొబ్బల శ్రీశైలం కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, యతం నరసింహ, మాజీ సింగిల్ విండో చైర్మన్ సంజీవ్ యాదవ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్వత రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దుబ్బల వెంకటయ్య, నాయకుడు కొండల్ యాదవ్, జంగయ్య, ఏఎంసీ డైరెక్టర్లు శేఖర్, రాజశేఖర్, కృష్ణ, రమాకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్ ఉన్నారు.

శైలజ మరణానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి: మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి రూరల్



శైలజ మరణానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని అస్వస్థకు గురైన విద్యార్థుల సంఘటనపై స్పందించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనేక శాఖల మీద పర్యవేక్షణ లేకపోవడం మూలంగానే ఇలాంటి సంఘ టనలు పునరావృతం అవుతు న్నాయని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు మరణిస్తున్న కూడా ఈ ప్రభుత్వంలో చలనం లేదన్నారు. 20 రోజులకు పైగా చికిత్స పొందుతూ గురుకుల విద్యార్థి శైలజ మరణించిన సంఘటన తీవ్రంగా కలచి వేస్తుందని ఆయన అన్నారు. ప్రతిరోజు రాష్ట్రంలో ఏదో ఒక గురుకుల పాఠశాల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చస్తున్నాయని ప్రభుత్వం కనీసం సమీక్షించడం లేదన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదని శైలజ మరణానికి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎవరెస్టు శిఖరం అంత ఎత్తుగా ఎదిగిన గురుకులాల ప్రతిష్ట ను కాంగ్రెస్ భ్రష్టు పట్టించిందని ఉమ్మడి పాలమూరు జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ వల్ల ఆసుపత్రిలో 30 పైగా విద్యార్థులు అడ్మిట్ అయ్యారని ఇదంతా ప్రభుత్వ పర్యవేక్షణ లోపమే సమస్యలకు కారణమని ఏడాది కావస్తున్న విద్యాశాఖ ,హెూమ్ శాఖ, మున్సిపల్, శాఖ మంత్రులను నియామకానికి దిక్కు లేదని ఆయన అన్నారు. గురుకులాల్లో జరుగుతున్న సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆసుపత్రి పాలైన విద్యార్థులకు నాణ్యమైన చికిత్స అందించాలని ఆయన అన్నారు.

మృతుల కుటుంబానికి నాయకుల పరామర్శ..

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి గెలవయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు తగుళ్ల యాదవ్ తదితర నాయకులు మంగళవారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం గెలవయ్య కుటుంబానికి రూ.3 వేల ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో ఉడుత బాలస్వామి, శివ కుమార్,ఆంజనేయులు, శివ, జెనిగిల్ల మహేష్, శరత్ పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు బట్టలు, నోట్ బుక్స్, పండ్లు, పంపిణీ

నవతెలంగాణ -మక్తల్

మక్తల్ పట్టణంలో గల అక్షయ రెడ్డి టెక్నో ష్ స్కూల్ నందు తెలుగు పరుశరామ్ తండ్రి వినయ్ కుమార్ కాలంకేరి గ్రామం వారి పుట్టినరోజు సందర్భంగా అదే స్కూల్ నందు చదువుతున్న నిడుగుర్తి గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని పిల్లలకోసం బట్టలు, నోటుబుక్స్, మరియు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అక్షయ రెడ్డి పాఠశాల డైరెక్టర్ అక్షయ రెడ్డి, ప్రిన్సిపల్ విజయ్ కుమార్, ఇంచార్జీ రమ్య ,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కల్వకోల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించినట్లు జి.వనిజ తెలిపారు. అనంతరం భారత మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రు జన్మదినం సందర్భంగా నెహ్రు చిత్రపటానికి పూలమాల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రుల ముందు విద్యార్థులచే ఆటలు, పాటలు, రోల్ ప్లే ప్రదర్శనలు చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.సాయిరెడ్డి, బి.నిర్మల, పి.శ్రవంతి,ఎల్.స్వాతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.